RNI Regd. No. TELTEL/2023/86207

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక

www.garudavarthanews.com
www.garudavarthanews.in

మేడ్చల్ మల్కాజ్గిరి | సంపుటి : 2 సంచిక : 34 | గురువారం, ఫిబ్రవరి 29, 2024 | పేజీలు : 4

## త్వరలో కొత్త రేషన్ కార్డులు పంపిణీ : మంత్రి పొంగులేటి

హైదరాబాద్ : పదవులు, అధికారం శాశ్వతం కాదని, చేసిన పనులే చరిత్రలో నిలిచిపోతాయని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కల ముందు ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీలను క్రమంగా అమలు చేస్తున్నామని చెప్పారు. ఏది ఏమైనా ఇచ్చిన హామీలను అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీలతో పాటు ఇతర హామీలను కూడా నెరవేరుస్తామన్నారు. అలాగే త్వరలోనే అర్హులందరికి కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేస్తామని మంత్రి పేర్కొన్నారు. ధరణిలో సవరణలు చేసి ఎలాంటి సమస్యలు లేకుండా అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు.

## భారతీయ రాకెట్‌పై...

# చైనా జాతీయ పతాకం



చెన్నై: తమిళనాడులోని కులశేఖరపట్నంలో భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ(ఇస్రో) తన రెండు ప్రయోగ కేంద్రాన్ని ఏర్పాటు చేయడాన్ని ప్రశంసిస్తూ తమిళనాడుకు చెందిన డిఎంకె మంత్రి ఒకరు వార్తాపత్రికల్లో ఇచ్చిన ఒక ప్రకటన(యాడ్) ప్రకంపనలు సృష్టించింది. ఆ ప్రకటనలో చైనా పతాకాన్ని రాకెట్‌పై ప్రముఖంగా ముద్రించడంతో తీవ్ర స్థాయిలో నిరసనలు వెల్లువెత్తాయి. తమిళనాడు పశు సంవర్ధక శాఖ మంతిర అనితా రాధాకృష్ణన్ తన వ్యక్తిగత హెూదాలో ఈ ప్రకటన ఇచ్చారు. ఈ వివాదాస్పద ప్రకటనపై మంత్రి స్పందించనప్పటికీ ఇస్రో రెండవ లాంచ్ ప్యాడ్ నిర్మాణం కానున్న తూత్తుకుడి నియోజకవర్గం ఎంపి కనిమోళి మాత్రం తన పార్టీని సమర్థించారు.జరిగిన తప్పును ఆమె అంగీకరించినప్పటికీ ఆ ప్రకటన తయారుచేసిన డిజైనర్ చేసిన పొరపాటని ఆమె చెప్పారు. తమ పార్టీపైన ఇంత తీవ్ర స్థాయిలో ఆగ్రహాన్ని వ్యక్తం చేయవలసిన అవసరం లేదని ఆమె తెలిపారు. ఆ ప్రకటనలో ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ ఫోటోలు పక్కపక్కనే ఉండగా వెనుక వైపు మధ్యలో ఒక రాకెట్ బొమ్మ ముద్రించి ఉంది. ఈ వివాదమంతా ఆ రాకెట్‌లోనే ఉంది. ఎరుపు రంగులో ఉన్న ఆ రాకెట్ ముందు భాగాన(ముక్కుపైన) నాలుగు బంగారు రంగు నక్షత్రాలు, కుడివైపున పెద్దగా ఐదవ నక్షత్రం ఉన్నాయి. అయితే ఇది చైనా జాతీయ పతాకాన్ని పూర్తిగా పోలి ఉండడమే ఈ వివాదానికి అసలు కారణం. దీనిపై అందరికన్నా ముందుగా ప్రధాని నరేంద్ర మోడీ, బిజెపి తీవ్రంగా స్పందించాయి. అధికార డిఎంకెపై ఆయన ఆగ్రహాన్ని ప్రకటించారు. డిఎంకె పనిచేయదని, కాని ఇతరులు ఘనతను తన ఖాతాలో వేసుకుంటుందని ప్రధాని ఆరోపించారు. తమ పథకాలపై వారి స్టిక్కర్లు వేసుకుంటారని, ఇప్పుడు వారు(డిఎంకె) అన్ని హద్దులు దాటారని ఆయన అన్నారు. ఇస్రో లాంచ్‌ప్యాడ్ ఏర్పాటు ఘనతను కూడా తమ కాతాలో వేసుకోవడానికి చైనా స్టిక్కర్‌ను అతికించారని డిఎంకెపై ప్రధాని మోడీ విమర్శలు గుప్పించారు.




హైదరాబాద్ : పాత డీఎస్సీ నోటిఫికేషన్‌ను రద్దు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు బుధవారం పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. కొత్తగా 11,062 టీచర్ పోస్టులతో రేపు కొత్త నోటిఫికేషన్ పాఠశాల విద్యాశాఖ జారీ చేయనుంది. అయితే.. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని విద్యాశాఖ తెలిపింది. తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గత ఏడాది ఇచ్చిన డీఎస్సీ నోటిఫికేషన్ రద్దు చేసింది. గతేడాది సెప్టెంబర్‌లో 5,089 టీచర్ పోస్టుల భర్తీకి ప్రభుత్వ నోటిఫికేషన్ ఇచ్చింది. అయితే గత నోటిఫికేషన్ రద్దు చేస్తూ 'కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్' ఆదేశాలు జారీ చేశారు. త్వరలో కొత్త నోటిఫికేషన్ ఇవ్వనున్నట్టు పాఠశాల విద్య శాఖ వెల్లడించింది. గతంలో అభ్యర్థులు చేసుకున్న దరఖాస్తులను కొత్త నోటిఫికేషన్‌కు వర్తింపజేస్తామని వెల్లడించారు. గతంలో అప్లై చేసుకున్న వారు మరో మారు అప్లై చేసుకోవాల్సిన అవసరం లేదని స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్ వివరించారు. కాగా గురువారం కొత్త డీఎస్సీ నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉంది.

## సుప్రీంకోర్టులో కవిత పిటిషన్‌పై విచారణ..

# మార్చి 13కి వాయిదా



హైదరాబాద్ : సుప్రీంకోర్టులో బిఆర్ఎస్ ఎంఎల్సి కవిత కేసు వచ్చే నెల 13కి వాయిదా పడింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో ఇడి నోటీసులను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో కవిత వేసిన పిటిషన్‌పై బుధవారం విచారణ జరగాల్సి ఉండగా సమయం లేకపోవడంతో నేడు ధర్మాసనం విచారణ జరపలేదు. విచారణను న్యాయస్థానం మార్చి 13 కు వాయిదా వేసింది. తనపై ఇడి ఎలాంటి ముందస్తు చర్యలు తీసుకోకుండా ఆదేశాలివ్వాలని సుప్రీంను కవిత కోరారు. అయితే సుప్రీం కోర్టు ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదు. ఈ స్కామ్‌కు సంబంధించి పలు మార్లు విచారణకు హాజరైన తర్వాత నిరుడు మార్చిలో కవిత సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఆమె తరపు అడ్వొకేట్ వందన సెఘల్ మొత్తం 105 పేజీలతో కూడిన రిట్‌పిటిషన్‌ను దాఖలు చేశారు. అప్పట్లో ఈ పిటిషన్‌ను విచారించిన సుప్రీంకోర్టు ధర్మాసనం కేంద్ర మాజీ మంత్రి చిదంబరం సతీమణి నళిని చిదంబరం, బెంగాల్ సిఎం మమతా బెనర్జీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీ పిటిషన్లతో ట్యాగ్ చేసింది. అయితే ఇటీవల ఈ పిటిషన్లు మరోసారి జస్టిస్ బెల ఎం.త్రివేది, జస్టిస్ పంకజ్ మిత్తల్ తో కూడిన బెంచ్ ముందుకు రాగా ఎందుకు అన్ని పిటిషన్లను కలిపి విచారించాలని ధర్మాసనం ప్రశ్నించింది. అన్ని పిటిషన్లు కలిపి విచారణ చేపట్టాలని తాము భావించడం లేదని తెలిపింది. తాజాగా సిబిఐ నోటీసుల నేపథ్యంలో కవిత దాఖలు చేసిన పిటిషన్‌పై కోర్టు ఏ నిర్ణయం తీసుకుంటుందోనన్న ఆసక్తి ఏర్పడింది. ఈ పిటిషన్‌పై తుది వాదనలు వింటామని ధర్మాసనం పేర్కొనడంతో విచారణ జరుగుతుందని అనుకున్నారు. కానీ విచారణ వాయిదా పడింది. ఈ పిటిషన్‌ను చూపుతూ తాజాగా ఇడి విచారణకు కవిత గైర్హాజరయ్యారు. అలాగే సిబిఐ ఇచ్చిన సమన్ల వ్యవహారంలో సమాధానం ఇచ్చిన కవిత ఈ కేసులోని అంశాలను వివరిస్తూ లేఖ రాసి విచారణకు హాజరయ్యేది లేదన్నారు. ఇడి కేసులో తనను విచారణకు పిలవబోమని అదనపు సొలిసిటర్ జనరల్ సుప్రీంకోర్టులో హామీ ఇచ్చార న్నారు. ఇదే హామీ సిబిఐకి కూడా వర్తిస్తుందని తన రిప్లైలో ప్రస్తావించారు. సుప్రీం కోర్టులో విచారణ జరగకపోవడతో ఇడి విచారణకు పిలవడం పై ఆంక్షలు ఉన్నట్లే అనుకోవచ్చు.

## మార్చి 4,5 తేదీల్లో ప్రధాని మోడీ...

# తెలంగాణలో పర్యటన



హైదరాబాద్ : రాష్ట్రంలో బిజెపి అగ్రనేతలు వరుస ఎన్నికల పర్యటనలు సిద్దమవుతున్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో డబుల్ డిజిట్ ఎంపి సీట్లు లక్ష్యంగా ముందుస్తు ప్రచారానికి నడుం బిగించారు. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిఆర్ఎస్ కంటే ముందుగా ప్రచారం చేపట్టి ప్రజలను ఆకట్టుకునేందుకు ఆపార్టీ నేతలు వ్యూహాలు రచిస్తున్నారు. ఎన్నికల షెడ్యూల్ కంటే ముందు ఆదిలాబాద్, సంగారెడ్డిలో ఏర్పాటు చేసిన సభలకు ప్రధాని మోడీ హాజరై ఎన్నికల ప్రచారం ప్రారంభించనున్నారు. మార్చి 4, 5 తేదీల్లో బహిరంగసభలతో పాటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారని పార్టీ సీనియర్లు వెల్లడించారు. వచ్చే నెల 4న హైదరాబాద్‌లో అమిత్ షా లోక్ సభ ఎన్నికల ప్రచారంలో పాల్గొనున్న సభ రద్దు అయినట్లు చెప్పారు.

**ప్రధాని మోడీ షెడ్యూల్....**

4వ తేదీన అదిలాబాద్, 5వ తేదీన సంగారెడ్డిలో పర్యటన

4వ తేదీ ఉదయం 10.30 నుండి 11 గంటల వరకు అదిలాబాద్ లో పలు కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్ట్ లకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం.

ఉదయం 11.15 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు అదిలాబాద్‌లో బహిరంగ సభ రాత్రి హైదరాబాద్ రాజ్ భవన్‌లో బస

**5వ తేదీన సంగారెడ్డిలో...**

ఉదయం 10 గంటలకు రాజ్ భవన్ నుండి బయలు దేరనున్న మోడీ

ఉదయం 10. 45 నుండి 11.15 వరకు వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

ఉదయం 11.30 నుండి మధ్యాహ్నం 12.15 వరకు బహిరంగ సభ తరువాత ఒడిషాకు వెళ్లనున్న మోడీ

# రీజనల్ రింగ్‌రోడ్డు దాకా హెచ్ఎండీఏ పరిధి విస్తరించాలి: సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్ ఫిబ్రవరి, 28 : అవుటర్ రింగ్ రోడ్డు లోపల వైపు ఉన్న ప్రాంతాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని హైదరాబాద్ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. క్రమంగా రీజనల్ రింగ్ రోడ్డు వరకు హెచ్ఎండీఏ పరిధిని విస్తరించాలని సూచించారు. గురువారం అధికారులతో సమీక్ష నిర్వహించారు. అవుటర్ రింగ్ రోడ్డు నుంచి రీజనల్ రింగ్ రోడ్డుకు అనుసంధానం ఉండేలా రేడియల్ రోడ్లు నిర్మించాలని చెప్పారు. ఇప్పటికే అభివృద్ధి చెందిన సిటీతో పాటు కొత్తగా విస్తరిస్తున్న చుట్టుపక్కల మున్సిపాలిటీల్లో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు అత్యధిక ప్రాధాన్యమివ్వాలని చెప్పారు. మాస్టర్ ప్లాన్-2050కి అనుగుణంగా ప్రత్యేక కన్సల్టెన్సీతో సిటీ అభివృద్ధికి విజన్ డాక్యుమెంట్ ను రూపొందించాలని సీఎం సూచించారు. సచివాలయంలో హెచ్ఎండీఏ అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. హెచ్ఎండీఏ పరిధిలోని చెరువులు, కుంటలను పరిరక్షించాల న్నారు. మరోవైపు ల్యాండ్ పూలింగ్‌ను వేగవంతం చేయాలని తెలిపారు. అవసరమైతే ల్యాండ్ పూలింగ్, అక్కడి స్థలాల అభివృద్ధి విషయంలో జిల్లా కలెక్టర్ల సహకారం తీసుకోవాలని, సమన్వయంతో పని చేయాలని సూచించారు. హెచ్ఎండీఏ పరిధిలో దాదాపు 8,374 ఎకరాల ల్యాండ్ పార్శిళ్లు ఉన్నాయి. వీటిలో 2031 పార్శిళ్లు వివిధ స్థాయిల్లో కోర్టు కేసుల్లో ఉన్నాయి. హెచ్ఎండీఏ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని, డిజిటల్, జీపీఎస్ విధానాలతో ఎక్కడ ఎంత స్థలముందో మ్యాపింగ్ చేయాలని సీఎం సూచించారు.

# రైతులు, రైతు కూలీల శ్రేయస్సే లక్ష్యం: జగన్



విజయవాడ : రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది. రైతు బాగుంటే అందరం బాగుంటాం, అందుకే మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ కంటే ఒక్కొక్క రైతుకు అదనంగా రూ. 17,500లు ఇస్తున్నామని ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి అన్నారు. తాడేపల్లిలోని సీఎం కార్యాలయంలో బుధవారం రైతు భరోసా పథకంలో బటన్ నొక్కి 53.58 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ. 1,078.36 కోట్లు జమ చేశారు. వరుసగా ఐదో ఏడాది.. వైఎస్సార్ రైతు భరోసా పెట్టుబడి సాయం సొమ్మును, రబీ 2021-22, ఖరీఫ్-2022 సీజన్ లలో రైతు కుటుంబాలకు సున్నా వడ్డీ రాయితీ సొమ్మును కూడా చెల్లించారు. ఈ రెండు పథకాలకు అర్హత పొందిన రైతు కుటుంబాల ఖాతాలకు సాయాన్ని సీఎం జగన్ తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయం నుంచి బటన్ నొక్కి జమ చేశారు.

**రైతులు, రైతు కూలీలు బాగుండాలి..**

ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ... మనది రైతు ప్రభుత్వమని, రైతులు, రైతు కూలీలు బాగుండాలని ప్రతి అడుగు వేశామని, క్రమం తప్పకుండా వైఎస్సార్ రైతు భరోసా కింద సహాయాన్ని అందించామని వివరించారు. పెట్టుబడి సాయాన్ని రైతన్నకు దన్నుగా అందించాం. రాష్ట్రంలో దాదాపు 50శాతం లోపు రైతుల కున్న భూమి అర హెక్టారు లోపలే. హెక్టారు లోపల ఉన్న రైతులు 70శాతం ఉన్నారు. ఈ పెట్టుబడి సహాయం వారికి ఎంతో మేలు చేసింది. వంద శాతం రైతులకు 80శాతం ఖర్చు రైతు భరోసా కింద కవర్ అయ్యిందని వివరించారు.

**మేనిఫెస్టోలో చెప్పినదానికంటే ఎక్కువే చేశాం..**

సున్నా వడ్డీ కింద కూడా రూ. 215.98 కోట్లు విడుదల చేస్తున్నాం. రుణాలు తీసుకుని క్రమం తప్పకుండా కట్టే రైతులకు మేలు చేస్తున్నాం. ఇప్పటివరకూ 84.66 లక్షల మంది రైతన్నలకు అందించిన వడ్డీ రాయితీ 2,050 కోట్లు. మొత్తంగా రైతు భరోసా, సున్నా వడ్డీ కింద రైతులకు ఇవాళ విడుదల చేస్తున్న మొత్తం రూ. 1,294.38 కోట్లు అందించామని సీఎం జగన్ స్పష్టం చేశారు. ప్రతీ పథకంలో దాదాపుగా పేద రైతు కుటుంబానికి అందుబాటులో ఉంచామని, ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన దానికంటే ఏడాదికి రూ. 12,500 బదులు వేయి పెంచి రూ. 13, 500 ఇచ్చాం. 50వేల స్థానంలో ఐదేళ్లలో రూ. 67,500 ఇచ్చాం. చెప్పినదానికంటే ఎక్కువగా ఇచ్చిన ప్రభుత్వం మనదేనన్నారు. రైతు కష్టం తెలిసిన ప్రభుత్వంగా ఈ ఐదేళ్లలో ముందుకు సాగినట్టు సీఎం తెలిపారు.

**ఉచిత విద్యుత్‌తో రైతులకు మేలు..**

19 లక్షల మంది రైతులకు 9గంటలపాటు నాణ్యమైన కరెంటు ఇస్తున్నాం. ఉచిత విద్యుత్ కింద ప్రతి రైతుకు రూ. 45వేల మేర మేలు జరుగుతుంది. ఏడాదికి దాదాపుగా రూ. 9వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. రైతుల తరఫున ఉచిత పంటల బీమాకు ప్రీమియం కడుతున్న ఏకైక రాష్ట్రం మనదేనన్నారు. గతంలో ఎప్పుడూ కూడా రైతుల తరఫున బీమా ప్రీమియం చెల్లించలేదని, దేశంలో కూడా ఎక్కడా లేదని సీఎం జగన్ తెలిపారు.

గరుడ వార్త



## సంపాదకీయం

# కాంగ్రెస్ ఢిల్లీ గులామిని వదులుకోవాలి!

తెలంగాణలో కాంగ్రెస్ విజయం అన్నది కేవలం కెసిఆర్ వ్యతిరేకతతోనే అని కాంగ్రెస్ నేతలు ఎంత త్వరగా గుర్తిస్తే అంతమంచిది.అలాగే ప్రజాసంక్షేమంతో పాటు అభివృద్ధి పనులను పరుగులు పెట్టించాలి. నిర్ణయాలు త్వరితంగా తీసుకుంటూనే.. వాటి అమలును కూడా వేగవంతం చేసుకోవాలి. ఈ క్రమంలో కాంగ్రెస్ పెద్దలను అతిగా ఇక్కడ జోక్యం చేసుకోకుండా చూసుకోవాలి. గత వాసనలు వదిలించుకుంటే తప్ప ఇక్కడి రేవంత్ ప్రభుత్వం నిలదిక్కుకోలేదు. ఇక్కడి నిరుద్యోగ యువత, కళాకారులు, మేధావులు, జర్నలిస్టులు, సబ్బండ వర్గాలు తెలంగాణ ఏర్పాటుకు పోరాడారు. ఎందరో ఆత్మార్పణం చేశారు.. వారి పోరాటంతో తెలంగాణ సాకారమయ్యింది. అయితే అది తన ప్రతిభ వల్లనే అని, తను మృత్యుముఖంలోకి వెళ్లి వచ్చానని ప్రకటించుకోవడంతో పాటు, పదేళ్ల పాటు కెసిఆర్ నిరంకుశంగా పాలించారు. విర్రవీగిన పాపానికి మూల్యం చెల్లించారు. దాని ఫలితమే కరిమింగిన వెలగపండులాగా ఇప్పుడు అప్పుల కుప్పలు బయటపడ్డాయి. నాయకుల అవినీతి బయటపడుతోంది. ఈ విషయాలను గుర్తించి ఇచ్చిన హామీల అమలు కోసం చేసే కార్యక్రమంలో కాంగ్రెస్ పెద్దలను పదేపదే పాల్గొనేలా చేయడం వల్ల ప్రజల్లో విమర్శలపాలు కాకతప్పదు. కేవలం ఇక్కడి ప్రజలే తమ హీరోలుగా కార్యక్రమాలతో ముందుకు సాగాల్సి ఉంది. అదే రేవంత్ ప్రభుత్వానికి శ్రీరామరక్ష కానుంది. మల్లికార్జున ఖర్గే మొదలు, రాహుల్, సోనియా, ప్రియాంకలను పార్టీపరంగా ఢిల్లీకి వెళ్లి కలవడం వేరు..అదే పనిగా వారే ఇక్కడి కార్యక్రమాలను నిర్దేశించేలా చేసుకోవడం వల్ల ముప్పు ఉంటుందని గుర్తించాలి. గతంలో ప్రతిపనికి ఢిల్లీకి వెళ్లిన కారణంగానే కాంగ్రెస్ భ్రష్టుపుట్టి, ప్రాభవం కోల్పోయింది. గతానుభవాలను బట్టి నడుచుకోవాల్సి ఉంది. అందుకే తెలంగాణ పాలనలో వారికి దూరంగా నిర్ణయాలు జరగాలి. వారి ప్రమేయం పెరిగితే మొదటికే మోసం జరగగలదు. ఇప్పటికే కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఢిల్లీ నుంచి పాలన అన్న విమర్శలు వస్తున్నాయి. రేపటి సిలిండర్, గృహజ్యోతి పథకాలను కూడా ఇక్కడి సామాన్యులతో ప్రారంభించి ఉంటే మరింతగా రేవంత్ ప్రతిభ పెరిగేది. ఎందుకంటే ఇండియా కూటమిలో లుకలుకలు ఇక్కడ ప్రభావం పడకుండా చూసుకోవాలి. అవకాశం వస్తే మింగేద్దామన్న రీతిలో బిజెపి, బిఆర్ఎస్ కాచుకుని ఉన్నాయి. 2024 లోక్‌సభ ఎన్నికలలో తాము 400కి పైగా సీట్లు గెలుచుకుని తీరతామని బీజేపీ ప్రకటిస్తోంది. వారసత్వ రాజకీయాలను గట్టిగా వ్యతిరేకిస్తోంది. కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఖర్గే ఉన్నా పెత్తనం సోనియా, రాహుల్‌దేనని తెలిసిందే. ఇప్పటికే కూటమి నుంచి నితీశ్ వైదొలిగారు. నీరసపడిన కాంగ్రెస్ ఇబ్బందికరమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నది. యూపిలోని అమేథీని ఇప్పటికే కోల్పోగా, రాయబరేలిలో కూడా విజయం కష్టమే. కాంగ్రెస్ ముక్త రాజకీయాలను మోడీ బలంగా తీసుకుని వెళుతున్నారు. కాంగ్రెస్ రాబోయే సార్వత్రిక ఎన్నికలలో కనీసం 50కి పైగా సీట్లనైనా కైవసం చేసుకోగలదా అన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. 2014 లోక్‌సభ ఎన్నికలను తీసుకుంటే.. కేవలం 44 సీట్లు మాత్రమే కాంగ్రెస్‌కు దక్కాయి. కాంగ్రెస్ స్వతంత్ర భారత సార్వత్రిక ఎన్నికల్లో ఇంత తక్కువ సీట్లను మాత్రమే గెలుచుకోవడం అదే మొదటిసారి. 2019 సార్వత్రిక ఎన్నికల్లో కూడాకాంగ్రెస్ పరిస్థితి మెరుగు పడలేదు. 2014లో కంటే కేవలం 8 సీట్లు మాత్రవే అదనంగా గెలుచుకోగలిగింది.. కేరళ, తమిళనాడులో అధికార పార్టీలతో పొత్తు పెట్టుకుని పోటీ చేయడం వల్లే 2019లో 52 సీట్లను కాంగ్రెస్ గెలుచుకోగలిగింది. 2024 సార్వత్రిక ఎన్నికలలో సైతం కేరళ, బహుశా తెలంగాణ మినహా మరే రాష్ట్రంలోనైనా కాంగ్రెస్ గెలుచుకోగల సీట్ల సంఖ్య రెండంకెలలో ఉండటమనేది కష్టమని ఒపీనియన్ పోల్స్ దాదాపుగా అన్నీ ఘోషిస్తున్నాయి. 2014లోనూ, 2019లోనూ కేంద్రంలో బీజేపీ అధికారానికి రావడానికి కాంగ్రెస్ స్వయంకృత రాజకీయాలే కారణం. ఈ నిజాన్ని రాష్ట్ర కాంగ్రెస్ నేతలు త్వరగా గుర్తించాలి. ఇక్కడ కాంగ్రెస్ ముసుగు ఉన్నా ప్రజలు మాత్రం కేవలం కెసిఆర్, బిజెపి వ్యతిరేకతతో గెలిపించారని తెలుసుకోవాలి. అలా తెలుసుకుని తమ రాజకీయాలన్నీ ఉద్యమ పోరాటాల చుట్టూ సాగించాలి. అప్పుడే తెలంగాణలో మెరుగైన ఫలితాలు వస్తాయి. ఎందుకంటే ఇప్పటికే బిజెపి బిఆర్ఎస్ వ్యతిరేక ప్రచారాన్ని ముమ్మరం చేసింది. బిఆర్ఎస్ ఒక్కసీటు గెల్చినా దేశానికి లాభం లేదని వాదిస్తోంది. బిఆర్ఎస్‌కు ఓటేస్తే మూసీలో వేసినట్లేనని వాదిస్తోంది. కవితకు సిబిఐ సమన్లు పంపడం ద్వారా బిఆర్ఎస్‌తో ఎలాంటి పొత్తు లేదని చెబుతోంది. కర్నాటక పరిస్థితులు వేరు. తెలంగాణ ప్రజలు వేరు. తెలంగాణలో ప్రజలు సెంటిమెంట్‌కు విలువనిస్తారు. అది చేజారకుండా చూసుకోవాల్సిన బాధ్యత సిఎం రేవంత్ రెడ్డికి, ఆయనతో పాటు అధికారం పంచుకున్న బృందానికి ఉంది. ఉద్యమకారులు, అమరుల కుటుంబాలు, పోరాటయోధులను ఆలంబనగా చేసుకుని వారి కార్యక్రమాలు సాగాలి. మేధావుల సూచనలు,సలహాలు తీసుకోవాలి. గృహజ్యోతి, సిలిండర్ పథకాలకు కూడా వీరినే హీరోలుగా తీసుకుని అమలు చేయాలి.

# తుంకుంటలో హైస్కూల్లో సైన్స్ ఎగ్జిబిషన్



**శామీర్ పేట (గరుడ వార్త):** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తుంకుంటలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తయారు చేసిన వివిధ సైన్స్ నమూనాలు, ఎగ్జిబిషన్ను ప్రదర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వసంతకుమారి, ఉపాధ్యాయులు వెంకటేశం తిరుమలేష్, మేరీ, నాగశారద వనజ, శ్రీదేవి, శైలజ, మంజుల, రజిని, అమీనాభి తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో టైలర్స్ డే వేడుకలు



**శామీర్ పేట(గరుడ వార్త) :** ఓ వ్యక్తికి నప్పే విధంగా బట్టలు కుట్టడంలో టాయిలెట్స్ పాత్ర ఎంతో కీలకం మని టైలర్స్ అభిప్రాయపడ్డారు. మూడు చింతలపల్లి మండల మేరు కుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం టైలర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేరుకుల సంఘం నాయకులు కేక్ కట్ చేసి వేడుకల నిర్వహించరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేరు కులాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకొని టైలర్లకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని అన్నారు. కార్యక్రమంలో శామీర్ పేట మండల అధ్యక్షుడు సోమ రాము, మూడుచింతలపల్లి మండల అధ్యక్షుడు ఓజల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కొత్త రాము, ప్రధాన కార్యదర్శి రాచర్ల శ్రీనివాస్, కోశాధికారి సోమ వెంకటేష్,సభ్యులు, ఓజల భానుచందర్, రాచర్ల బలరాం సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఆవుల కొనుగోలులో...

# రూ. 3 కోట్లు స్వాహా

**హైదరాబాద్ ఫిబ్రవరి, 28 :** తెలంగాణ పశుసంవర్ధక శాఖలో రోజుకు స్కామ్ బయటపడుతోంది. మొన్న గొర్రెల కుంభకోణం బయటకు రాగా, తాజాగా మరో స్కామ్ వెలుగుచూసింది. ఆవుల కొనుగోలులో దాదాపు 3 కోట్ల రూపాయల నిధులను కాంట్రాక్టర్లు, పశుసంవర్ధక శాఖ అధికారులు తమ బినామీ ఖాతాలోకి మళ్లించినట్లు గుర్తించారు. ఆవుల కొనుగోలు అక్రమాలపై ఏసీబీ అధికారులు ఆరా తీస్తున్నారు. నిధులు స్వాహా అయినట్లు గుర్తించిన అధికారులు సంబందిత సిబ్బందిపై కేసులు నమోదు చేసేందుకు రంగం సిద్దం చేసుకుంటున్నారు..

**బినామీ అకౌంట్లకు మారిన డబ్బు..**

ప్రభుత్వ నిధుల నుంచి 8.5 కోట్ల రూపాయలను గత ప్రభుత్వం విడుదల చేసింది.. ఆవులు అమ్మిన వ్యాపారులకు మాత్రం 4 కోట్ల రూపాయలు మాత్రమే అకౌంట్లో జమయ్యాయి.

మిగిలిన 4.5 కోట్ల రూపాయల బినామీ అకౌంట్స్ కి ముఠా సభ్యులు మళ్ళించారు. రైతులు నిలదీయడంతో ముఠా సభ్యులు కోటిన్నర రూపాయలను తిరిగి ఇచ్చారు. తమకు ఇంకా మూడు కోట్ల రూపాయలు పశుసంవర్ధక శాఖ నుంచి రావాలంటూ ఏసీబీ అధికారులకు పుంగనూరు ఆవుల రైతులు ఫిర్యాదు చేశారు. దీంతో ఈ కేసును ఏసీబీ అధికారులు దర్యాప్తు చేశారు.. బినామీ పేర్లతో బ్యాంకుల నుంచి నగదు విత్ డ్రా చేసినట్లు తేల్చారు.

బినామీలను సైతం గుర్తించారు.. అలాగే ఈ స్కామ్ లో పశుసంవర్ధక శాఖలోని పలువురు సిబ్బంది హస్తం ఉన్నట్లు గుర్తించారు.. దీంతో వారందరిపై కేసులు నమోదు చేసి అరెస్ట్ కు రంగం సిద్ధం చేసుకుంటున్నారు ఎసిబి అధికారులు.

## పశుసంవర్ధక శాఖలో...

# మరో స్కాం



# బిజెపిపై విరుచుకుపడిన ప్రియాంక

న్యూఢిల్లీ : హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వంలో రాజకీయ సంక్షోభం నెలకొన్న నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ (బిజెపి)పై కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ధన బలం, కేంద్ర సంస్థలను దుర్వినియోగం ద్వారా ప్రజల తీర్పును బిజెపి 'అణచివేయాలని' చూస్తోందని ప్రియాంక ఆరోపించారు. రాష్ట్రాన్ని 'రాజకీయ విపత్తు' దిశగా నెట్టేందుకు బిజెపి యత్నిస్తోందని కూడా ఆమె ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో సాధారణ ప్రజలకు తమకు ఇష్టమైన ప్రభుత్వాన్ని ఎంచుకునే హక్కు ఉందని ప్రియాంక చెప్పారు. 2022లో హిమాచల్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఆమె కీలక పాత్ర పోషించడమే కాకుండా రాష్ట్రంలోని పార్టీ వ్యవహారాల్లో సంబంధం కలిగి ఉన్నారు. 'హిమాచల్ ప్రజలు ఈ హక్కును వినియోగించుకుని స్పష్టమైన ఆధిక్యంతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు.

కానీ, ధన బలాన్ని, కేంద్ర సంస్థల అధికారాన్ని, కేంద్రం అధికారాన్ని దుర్వినియోగం చేయడం ద్వారా హిమాచల్ ప్రజల ఈ హక్కు అణచివేతకు బిజెపి ప్రయత్నిస్తోంది' అని ప్రియాంక 'ఎక్స్'లో హిందీ పోస్ట్‌లో పేర్కొన్నారు. ఇందు కోసం ప్రభుత్వ భద్రత, ఇతర యంత్రాంగాన్ని బిజెపి వినియోగిసస్తున్న తీరు దేశ చరిత్రలో కని విని ఎరగనిది అని ఆమె అన్నారు. 25 మంది ఎంఎల్‌ఎలు ఉన్న పార్టీ 43 మంది ఎంఎల్‌ఎల ఆధిక్యాన్ని సవాల్ చేస్తున్నదంటే ప్రతినిధుల కొనుగోలుపై అది ఆధారపడిందని స్పష్టంగా విదితం అవుతోందని ప్రియాంక వ్యాఖ్యానించారు. 'వారి (బిజెపి) దృక్పథం అనైతికం, రాజ్యాంగవిరుద్ధం. హిమాచల్, దేశ ప్రజలు సర్వం చూస్తున్నారు. ప్రకృతి వైపరీత్యం సమయంలో రాష్ట్ర జనానికి అండగా నిలవని బిజెపి ఇప్పుడు రాష్ట్రాన్ని రాజకీయ విపత్తు దిశగా నెడుతున్నది' అని ప్రియాంక



విమర్శించారు. ఇది ఇలా ఉండగా, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ బుధవారం విలేకరులతో మాట్లాడుతూ, పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సిమ్లాకు ముగ్గురు పరిశీలకులు భూపేష్ బాఘెల్, భూపిందర్ సింగ్ హుడా, డికె శివకుమార్‌లను పంపినట్లు వెల్లడించారు. కాంగ్రెస్ అభ్యర్థి అభిషేక్ మను సింఘ్వీని తమ అభ్యర్థి హర్ష్ మహాజన్ ఓడించడంతో రాష్ట్రంలోని ఏకైక రాజ్యసభ సీటును బిజెపి కైవసం చేసుకొనడంతో ఈ సంక్షోభానికి తెర లేచింది.



# తహసిల్దార్ యాదగిరి రెడ్డిని శాలువాతో సన్మానించిన జిల్లా నాయకులు కమటం కృష్ణారెడ్డి

**శామీర్ పేట(గరుడ వార్త) :** శామీర్ పేట మండల్ తాసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన యాదగిరి రెడ్డిని జిల్లా నాయకులు కమటం కృష్ణారెడ్డి శాలువాతో సన్మానించారు. ఇటీవల బదిలీపై శామీర్ పేట మండల తహసిల్దార్ పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా బుదవారం శామీర్ పెట మండల మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు, జిల్లా కాంగ్రెస్ కమిటీ సీనియర్ నాయకుడు, అలియాబాద్ గ్రామ మాజీ సర్పంచ్ కమటం కృష్ణారెడ్డి తహసిల్దార్ యాదగిరి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రత్యేక హెూదాపై...

# కాంగ్రెస్ డిక్లరేషన్



అమరావతి: మార్చి 1న తిరుపతి సభలో ప్రత్యేక హెూదాపై కాంగ్రెస్ డిక్లరేషన్ ప్రకటిస్తుందని కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలిపారు. ఎపికి ప్రత్యేక హెూదా ఎంత ముఖ్యమో అందరికీ తెలుసునని పేర్కొన్నారు. బుధవారం ఆమె మీడియాతో మాట్లాడారు. విపక్షంలో ఉన్నప్పుడు ప్రత్యేకహెూదా కోసం వైఎస్ఆర్‌సిపి పోరాడిందని, ఇప్పుడు ప్రత్యేక హెూదా గురించి ఎందుకు మాట్లాడడం లేదని దుయ్యబట్టారు. ఎపికి ప్రత్యేక హెూదా ఇస్తామని ప్రధాని నరేంద్ర మోడీ తిరుపతిలో ప్రకటించారని, పదేళ్లుగా ప్రత్యేక హెూదా అంశాన్ని కేంద్రం ఎందుకు విస్మరించిందని షర్మిల ప్రశ్నించారు. ప్రధాని మోడీ హామీ ఇచ్చిన చోటనే కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్ ప్రకటించనుందని చెప్పారు. ప్రత్యేక హెూదా ఇవ్వాలని పార్లమెంటులో బిజెపి అడిగిందని, ఎపిని హార్డ్‌వేర్ హబ్‌గా అభివృద్ధి చేస్తామని మోడీ ఇచ్చిన విషయాన్ని ఎందుక మర్చిపోయారని ధ్వజమెత్తారు. ఎపిలో పెట్రోలియం రీసెర్చ్ సెంటర్‌ను నిర్మిస్తామని పిఎం మోడీ అన్నారని తెలిపారు.


## హిమాచల్ ప్రదేశ్ పరిస్థితులు...

# తెలంగాణలో రావచ్చు



హైదరాబాద్ ః ప్రస్తుతం హిమాచల్ ప్రదేశ్ కాంగ్రెస్‌లో కొనసాగుతున్న పరిస్థితులు త్వరలో తెలంగాణలో కనిపించవచ్చని రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ అసక్తికర వ్యాఖ్యలు చేశారు. బుధవారం రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షోభంలో ఉందని, అధికార కాంగ్రెస్‌పై సొంత ఎమ్మెల్యేలు తిరగబడ్డారని అసహనం తోనే రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బిజెపికి ఓటేశారన్నారు. హిమాచల్ ప్రదేశ్‌లో ఉన్న కాంగ్రెస్ పరిస్థితి తెలంగాణలోనూ రావచ్చని, రాష్ట్రంలో తుమ్మితే ఊడిపోయే ముక్కులా కాంగ్రెస్ కనిపిస్తుందని చాలా మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలు మా పార్టీ పెద్దలతో టచ్‌లో ఉన్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో రేవంత్‌రెడ్డి పరిస్థితి దారుణంగా మారుతుందని ఎద్దేవా చేశారు. తెలంగాణలో 17 ఎంపీ స్థానాలకు ఒంటరిగానే పోటీ చేస్తామని ఎన్నికల బరిలో గెలిచే గుర్రాలనే బరిలోకి దింపుతున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి సహా మంత్రులు ఇష్టానుసారం మాట్లాడుతున్నారని, వాళ్లు తమ భాషను మార్చుకోవాల్సిన అవసరం ఉందంటూ వ్యాఖ్యానించారు. దురుసు మాటలు ఆపి హామీల సంగతి ఆలోచించాలని సూచించారు. 10 ఏళ్లు అధికారంలో ఉండి ఒక్కసారిగా అది దూరం అయ్యే సరికి బిఆర్ఎస్ సైతం ఇష్టానుసారం వ్యవహరిస్తోందన్నారు.


# కాంగ్రెస్‌కు అంతిమ పరీక్ష....




న్యూఢిల్లీ అధికార నడవాలలో ఇప్పుడు ఒక ఆసక్తికరమైన పిచ్చాపాటీ జరుగుతోంది. కాంగ్రెస్ మయమవుతున్న (కాంగ్రెస్ – యుక్త్) బీజేపీలోకి, కాంగ్రెస్ ను విడనాడి వెళ్లనున్న తదుపరి నాయకుడు ఎవరు? నిజంగా ఉత్కంఠభరితమైన ఊహాగానం, అవునా? 2024 లోక్‌సభ ఎన్నికలలో తాము 400కి పైగా సీట్లు గెలుచుకుని తీరతామని బీజేపీ నిశ్చిత స్వరంతో, తిరుగులేని రీతిలో చెబుతుండగా నీరసపడిన కాంగ్రెస్ ఒక మహా ఇబ్బందికరమైన ప్రశ్నను ఎదుర్కొంటున్నది: భారత పురాతన రాజకీయపక్షం రాబోయే సార్వత్రక ఎన్నికలలో కనీసం 50కి పైగా సీట్లనైనా కైవసం చేసుకోగలదా? 2014 లోక్‌సభ ఎన్నికలను గుర్తు చేసుకోండి. కేవలం 44 సీట్లు మాత్రమే కాంగ్రెస్‌కు దక్కాయి. భారత జాతీయ కాంగ్రెస్ స్వతంత్ర భారత సార్వత్రక ఎన్నికలలో ఇంత తక్కువ సీట్లను మాత్రమే గెలుచుకోవడం అదే మొదటిసారి. మరి 2019 సార్వత్రక ఎన్నికలలోనైనా కాంగ్రెస్ పరిస్థితి మెరుగుపడిందా? ఊహూ! 2014లో కంటే కేవలం 8 సీట్లు మాత్రమే అదనంగా గెలుచుకోగలిగింది.. కేరళ, తమిళనాడులో అధికార పార్టీలతో పొత్తు పెట్టుకుని పోటీ చేయడం వల్లే 2019లో 52 సీట్లను కాంగ్రెస్ గెలుచుకోగలిగింది. 2024 సార్వత్రక ఎన్నికలలో సైతం కేరళ, బహుశా తెలంగాణ మినహా మరే రాష్ట్రంలోనైనా కాంగ్రెస్ గెలుచుకోగల సీట్ల సంఖ్య రెండంకెలలో ఉండటమనేది కనాకష్టమని ఒపీనియన్ పోల్స్ దాదాపుగా అన్నీ ముక్తకంఠంతో ఘోషిస్తున్నాయి. 2014లోనూ, 2019లోనూ కేంద్రంలో బీజేపీ అధికారానికి రావడానికి ఒక బలమైన కారణం 'వాయవ్య భారత' రాష్ట్రాల సంపూర్ణ మద్దతే అని చెప్పి తీరాలి. మరి ఈసారీ భారతదేశ పశ్చిమ తీర ప్రాంతాల నుంచి హిందీ భాషా రాష్ట్రాల దాకా ఎల్లెడలా ఓటర్లు బీజేపీ వైపే ఉన్నారు. ఈ వాస్తవాన్ని గుర్తించినందునే కాంగ్రెస్ ప్రస్థానం మరింత కష్టభరితంగా సాగుతోంది. 2019లో వాయవ్య భారత్‌లోని పది రాష్ట్రాలలోని మొత్తం 243 సీట్లలో కేవలం 6 సీట్లను మాత్రమే కాంగ్రెస్ గెలుచుకోగలిగింది. ఎన్నికల పోరాటాలలో కాంగ్రెస్ పరాజయాలు 2014లో నరేంద్ర మోదీ ఉత్థానంతోనే ప్రారంభమవలేదు. 1984లో ఇందిర హత్యానంతరం ప్రచండంగా వీచిన కాంగ్రెస్ అనుకూల సానుభూతి పవనాలలో లభించిన చరిత్రాత్మక విజయం తరువాత మరే సార్వత్రక ఎన్నికలలోనూ సాధారణ మెజారిటీ సీట్లను గెలుచుకోవడంలో కాంగ్రెస్ ఘోరంగా విఫలమయింది. 1984 అనంతరం నాలుగు దశాబ్దాల కాలంలో 200కి పైగా సీట్లను కాంగ్రెస్ గెలుచుకోవడమనేది కేవలం రెండుసార్లు మాత్రమే సంభవించింది. 1991 సార్వత్రక ఎన్నికలలో మొదటి దశ పోలింగ్ అనంతరం రాజీవ్ గాంధీ దుర్మరణం కారణంగా మారిన రాజకీయ పరిస్థితులలోనూ, ఆ తరువాత 2009లో డాక్టర్ మన్మోహన్ సింగ్ నాయకత్వానికి విస్తృత ప్రజామోదం లభించినప్పుడు మాత్రమే భారత జాతీయ కాంగ్రెస్ 200కి పైగా సీట్లను గెలుచుకోగలిగింది. లోక్‌సభలో కాంగ్రెస్ సంఖ్యాబలం అంతకంతకూ తగ్గిపోతోంది. అయితే ఈ దుస్థితిని నివారించుకుని తన బలాన్ని మెరుగుపరుచుకొనేందుకు గత దశకంలో కాంగ్రెస్ ఏమి చేసింది? రాజ్యాంగ సంస్థ – ఎన్నికల సంఘం, దర్యాప్తు సంస్థలు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, సీబీఐతో పాటు న్యాయవ్యవస్థ, మీడియాపై అధికారపక్షం సంపూర్ణ నియంత్రణ సాధించడం వల్లే పరిస్థితులు పూర్తిగా తమకు ప్రతికూలంగా మారాయని, సమస్థాయిలో పోటీ పడే అవకాశాలు మృగ్యమయ్యాయని కాంగ్రెస్ నాయకులు తరచు ఆక్రోశిస్తున్నారు. ఇందులో నిజం లేదని ఎవరైనా ఎలా అనగలరు? నిస్సిగ్గుగా అధికార దుర్వినియోగానికి పాల్పడి, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను కూలగొడుతుండడం వల్లే బీజేపీ తన రాజకీయ ప్రత్యర్థులపై అన్ని విధాల ఆధిక్యత సాధించింది. అయితే బీజేపీకి ప్రత్యామ్నాయంగా తనను తాను పునర్వ్యవస్థీకరించుకోలేని కాంగ్రెస్ అశక్తత ఆ పార్టీ పతనానికి ఏ మేరకు దోహదం చేసింది?

రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలు ప్రజలతో పటిష్ఠ, ఆత్మీయ సంబంధాలను పునరుద్ధరించుకోవడంలో కాంగ్రెస్‌కు విశేషంగా తోడ్పడుతున్నాయనడంలో సందేహం లేదు. అయితే దశాబ్దాల తరబడి ప్రజలతో సంస్థాగతంగా మమేకమవడాన్ని కాంగ్రెస్ పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. ఇదొక ఘోర తప్పిదం. అప్పుడప్పుడు జోడో యాత్ర లాంటి విన్యాసాలు ఆ నిర్లక్ష్యంతో వాటిల్లిన నష్టాన్ని పూరించలేవు. రాహుల్ ఒక సాహసోపేతుడైన నాయకుడుగా కన్పిస్తున్న మాట వాస్తవం. అయితే ఆయన తుఫానులో చిక్కుకున్న నౌకకు కెప్టెన్ లాంటి వాడని చెప్పక తప్పదు. నౌకను ముందుకు తీసుకువెళ్లడానికి కెప్టెన్ కృతనిశ్చయంతో ఉన్నాడు, సందేహం లేదు. అయితే ధ్వంసమవుతున్న నౌకతో ఆయన చేయగలిగేదేమిటి? నౌకను ఒడిదుడుకులు లేకుండా ముందుకు నడపడం ఎలా సాధ్యమవుతుంది? అలాగే కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేను కూడా చూడండి. మండల స్థాయి పార్టీ నేతలు, కార్యకర్తలతో కూడా సంబంధాలు పెట్టుకోవడానికి ఆయన చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నారు. అయితే బలమైన ప్రత్యర్థిపై సుదీర్ఘ పోరాటం చేయగల దృఢ సంకల్పం, ధైర్యం, సామర్థ్యం ఆయనకు ఉన్నాయా? ఇప్పుడు ఎనిమిది రాష్ట్రాలలో బీజేపీ ప్రభుత్వాలకు సారథ్యం వహిస్తున్న ముఖ్యమంత్రులు ఒకప్పుడు కాంగ్రెస్‌లో ఉన్నవారే. గత ఒక దశాబ్ద కాలంలోనే కనీసం 13 మంది మాజీ ముఖ్యమంత్రులు కాంగ్రెస్ పార్టీకి గుడ్‌బై చెప్పి బీజేపీలో చేరారు. అధికార లాలసే ఇందుకు కారణమని చెప్పక తప్పదు. సదా అధికార పక్షంలో ఉండడవే అన్ని విధాల శ్రేయస్కరమని ఆ ఫిరాయింపుదారులలో కొంత మంది భావించివుంటారు. సరే, తమపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, సీబీఐ దాడులు జరగవచ్చనే భయంతోనే మరికొందరు కాంగ్రెస్‌ను విడనాడి అధికారపక్షం గూటికి చేరారు. మరీ ముఖ్యంగా పార్టీ కేంద్ర నాయకత్వ ధోరణులకు విసిగిపోయిన ఇంకొందరు తిరుగుబాటుకు పూనుకున్నారు. సీనియర్ నాయకులు కొత్త తరం నేతలకు నాయకత్వ బాధ్యతలు అప్పగించడానికి ససేమిరా అనడం వల్లే మధ్యప్రదేశ్‌లో జ్యోతిరాదిత్య సింధియా, అసోంలో హిమంత బిశ్వశర్మ కాంగ్రెస్ నుంచి నిష్క్రమించారు. ఇప్పుడు వారు తమకు ఒక ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకుంటున్నారు గతంలో కాంగ్రెస్‌లో సర్దుబాటు వైఖరితో వ్యవహరించే ఆచరణాత్మక నాయకత్వ విధానాలు వర్ధిల్లాయి. ప్రతీ ఒక్కరి ప్రయోజనాలు నెరవేరేవి. తత్కారణంగా అందరూ పార్టీ శ్రేయస్సును కోరుకునేవారు. అయితే ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. 'వారు', 'మనమూ' అన్న వైఖరితో వ్యవహరించడం సాధారణమైపోయింది. 2013లో జైపూర్ ప్లీనరీలో 'అధికారం విషతుల్యమైనది' అని రాహుల్ గాంధీ ఉద్ఘాటించారు. అధికార సాధనే ప్రధాన అస్తిత్వ సూత్రంగా ఉన్న పార్టీ నాయకుల, కార్యకర్తల నుద్దేశించి తాను మాట్లాడుతున్నానన్న విషయాన్ని ఆయన మరచిపోయారు. కాంగ్రెస్‌కు భిన్నంగా బీజేపీ, సంఘ్ పరివార్ అనే ఒక సైద్ధాంతిక మహాశక్తి రాజకీయ విభాగం. కార్యకర్తలలో భావజాల సౌభ్రాతృత్వమే బీజేపీని కష్ట కాలంలో సైతం సమైక్యంగా ఉంచింది. 1984లో కేవలం రెండు సీట్లు మాత్రమే సాధించిన సందర్భంలో కూడా కార్యకర్తలు కానీ, నాయకులు గానీ ఎవరూ బీజేపీని వీడలేదు. పార్టీ పురోగతికే అందరూ అంకితమయ్యారు. ఇప్పుడు ఆ పార్టీ వ్యవహారాలలో నరేంద్ర మోదీ మాటకే తొలి, మలి ప్రాధాన్యం. ఆ మాటే తుది నిర్ణయం. ప్రతి ఒక్కరూ ఆయన నిర్దేశించిన దాన్ని ఔదల దాల్చాల్సిందే అధికార కేంద్రీకరణ పట్ల ఎంతగా అసంతృప్తి ఉన్నప్పటికీ అధినేత ఆదేశాలను ధిక్కరించేందుకు ఎవరూ సాహసించడం లేదు. సాహసించ లేరు కూడా. ఆ ఆదేశాలను విధిగా పాటిస్తున్నారు. కాంగ్రెస్ పునరుజ్జీవన మార్గమేమిటి? 'కొత్త' బీజేపీ వలే మరింత నిరంకుశత్వ పార్టీగా వ్యవహరించడం కాకుండా, 'పాత' కాంగ్రెస్ వలే అందరినీ కలుపుకుని పోవాలి. మరింత సమ్మిళిత పార్టీగా రూపొందడవే కాంగ్రెస్‌కు పాత వైభవాన్ని పునరుద్ధరించగలదు. ఇందుకు కొత్తతరం నాయకుల ప్రతిభాపాటవాలను గుర్తించి తీరాలి.

## హిమాచల్‌లో బలపరీక్ష తప్పదా..? అసెంబ్లీలో పార్టీల బలబలాలెంత..?



సిమ్లా : హిమాచల్ ప్రదేశ్‌లో రాజకీయాలు రసవత్తరంగా మారాయి. అధికార పార్టీ కాంగ్రెస్‌ను కనుమరుగు చేసేందుకు భారతీయ జనతా పార్టీ పక్కా వ్యూహంతో ముందుకు వెళ్తోంది. నిన్న జరిగిన రాజ్యసభ ఎన్నికలే దానికి నిదర్శనం.

కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆరుగురు ఎమ్మెల్యేలు, ముగ్గురు ఇండిపెండెంట్లు క్రాస్ ఓటింగ్‌కు పాల్పడ్డారు. ఈ తొమ్మిది మంది బీజేపీ అభ్యర్థికి మద్దతుగా ఓటు వేశారు. ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ముగ్గురు ఇండిపెండెంట్లు బీజేపీలో చేరుతారని వార్తలు వినిపిస్తున్నాయి. దీంతో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి గడ్డుకాలం ఎదురయ్యే పరిస్థితి ఉంది. బీజేపీ అధికారాన్ని చేజిక్కించుకునే అవకాశం ఉంది. ఈ పరిణామాల మధ్య సీఎం పదవికి సుఖ్‌విందర్ సింగ్ సుఖు రాజీనామా చేసినట్లు వార్తలు వచ్చాయి. కానీ తాను ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయలేదని, బీజేపీ నేతలు అలా ప్రచారం చేస్తున్నారని సీఎం సుఖు స్పష్టం చేశారు. తాజా పరిణామాలతో అధికార కాంగ్రెస్.. అసెంబ్లీలో తమ బలాన్ని నిరూపించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**పార్టీల బలబలాలు ఎంత..?**

హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీలో మొత్తం ఎమ్మెల్యేల సంఖ్య 68. ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన మేజిక్ ఫిగర్ 35. 2022లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 40 స్థానాల్లో గెలిచి అధికారాన్ని చేజిక్కించుకుంది. ముగ్గురు స్వతంత్ర ఎమ్మెల్యేలు కూడా కాంగ్రెస్ పార్టీకే మద్దతు పలికారు. 2017 ఎన్నికల్లో 44 నియోజకవర్గాల్లో గెలుపొంది, సీఎం పీఠాన్ని కైవసం చేసుకున్న బీజేపీ.. 2022 ఎన్నికల్లో మాత్రం 25 స్థానాలకే పరిమితమైంది. అయితే నిన్న రాజ్యసభ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌కు పాల్పడ్డ ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ముగ్గురు ఇండిపెండెంట్లు.. బీజేపీలో చేరితే.. సభ్యుల సంఖ్య 34కు చేరుతుంది.

**బీజేపీ ఎమ్మెల్యేలది బహిష్కరణా..? సస్పెండా..?**

అయితే బుధవారం బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా ఆ రాష్ట్ర స్పీకర్ కుల్దీప్ సింగ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. సభలో గందరగోళం సృష్టించి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసిన 15 మంది బీజేపీ ఎమ్మెల్యేలను సభ నుంచి బహిష్కరిస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. అయితే వీరిది బహిష్కరణా..? సస్పెండా..? అనే విషయంలో స్పష్టత లేదు. ఒక వేళ బీజేపీ ఎమ్మెల్యేలు బహిష్కరణకు గురైతే సభా బలం 53కు చేరుతుంది. అప్పుడు మేజిక్ ఫిగర్ 27 అవుతుంది. బలపరీక్షలో కాంగ్రెస్ పార్టీ సులభంగా గట్టెక్కుతుంది. అయితే బీజేపీ ఎమ్మెల్యేలు సభ నుంచి బహిష్కరించబడ్డారా..? సస్పెండ్‌కు గురయ్యారా..? అనే విషయంలో స్పష్టత లేదు. బీజేపీ ఎమ్మెల్యేలు సస్పెండ్‌కు గురైతే సభా బలం 68గానే ఉంటుంది. మేజిక్ ఫిగర్ 35. ఆరుగురు ఎమ్మెల్యేలు బీజేపీలో చేరితే కాంగ్రెస్ బలం 34కు చేరుతుంది. కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోయే అవకాశం ఉంటుంది. ఇప్పటికే విక్రమాదిత్య సింగ్ మంత్రి పదవికి రాజీనామా చేశారు.

## నెహ్రూ, గాంధీ కుటుంబం అమేథిని అభివృద్ధి చేయలేదు: స్మృతి ఇరానీ



అమేథి (యుపి): కేంద్ర మంత్రి, అమేథి ఎంపి స్మృతి ఇరానీ బుధవారం నెహ్రూ, గాంధీ కుటుంబంపై తీవ్ర విమర్శలు చేశారు. వారు 50 ఏళ్లకు పైగా అమేథిని అభివృద్ధి చేయలేదని, స్థానిక ప్రజలు నిరుపేదలుగా, నిస్సహాయులుగా ఉండిపోయి, చేతులు జోడించి తమను వేడుకోవాలన్నది వారి ధ్యేయమని స్మృతి ఇరానీ ఆరోపించారు. అమేథి సమీపంలోని పాండేగంజ్ గ్రామంలో ఒక కార్యక్రమంలో స్మృతి ఇరానీ ప్రసంగిస్తూ, 'ఎంపిని కలుసుకోవడానికి ఇక్కడి ప్రజలు ఢిల్లీకి వెళుతుండే రోజులను కూడా అమేథి చూసింది. ఆ సమయంలో ఎంపిలు విదేశాలకు వెళ్లడమో లేక వారి భద్రత సిబ్బంది ప్రజలను లోనికి అనుమతించకపోడమో జరిగేది' అని చెప్పారు. 'స్థానిక ప్రజలు నిరుపేదలుగా, నిస్సహాయులుగా ఉండిపోయి, చేతులు జోడించి తమను వేడుకొనేలా చేయడానికే నామ్‌దార్‌లు (గాంధీ కుటుంబం) 50 ఏళ్ల పాటు అమేథిని అభివృద్ధి చేయలేదు' అనిఆమె ఆక్షేపించారు.

'వారి ఆలోచన ధోరణి కారణంగా అమేథిలోని లక్షా ఎనిమిది వేల కుటుంబాలకు ఇళ్లు లేవు. అంతే కాదు. నాలుగు లక్షల కుటుంబాలకు తాగు నీటికి కుళాయిలు లేవు. మూడు లక్షల కుటుంబాలకు మరుగుదొడ్లు లేవు. ఇక్కడ నుంచి ఎన్నికైన ఎంపిలకు జనంతో సంబంధం లేదు. ఎంపిలు ఐదు సంవత్సరాలకు ఒకసారి అమేథికి వస్తుండేవారు' అని ఆమె విమర్శించారు. కాంగ్రెస్‌కు కంచుకోటగా ఒకప్పుడు పరిగణన పొందిన అమేథి నియోజకవర్గం నుంచి స్మృతి ఇరానీ 2019 లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై గెలుపొందారు.

## వదంతులతో గ్రామాల్లో అలజడి



సోషల్ మీడియాలో వదంతుల వ్యాప్తి అమాయకుల ప్రాణాల మీదకు తెస్తోంది.. మంచికి ఉపయోగించాల్సిన వాట్సాప్.. ఫేస్‌బుక్‌లను కొందరు ఆకతాయిలు అబద్ధాలు, వికృత ప్రచారానికి వాడుకుంటున్నారు. దీంతో ప్రజల్లో భయ బ్రాంతులు పెరుగుతున్నాయి. గ్రామాలకు పిల్లలను ఎత్తుకుని పోయే కిడ్నాప ర్లు.. సైకోలు వస్తున్నారనే పుకార్లు వాట్సాఫ్, ఫేస్‌బుక్‌లలో వైరల్ అవుతుండడంతో అమాయకులు బలవు తున్నారు. గ్రామాల్లో ఎవరైన కొత్త వ్యక్తులు కనిపిస్తే వారు ఎవ్వరో తెలుసుకోకుండా నే చితకబాదుతున్నారు. దీంతో అమాయకులు తీవ్ర గాయాలపాలై ఆసుపత్రుల పాలవుతున్నారు. నాలుగైదు రోజులుగా జిల్లాలో అక్కడక్కడ ఇలాంటి సంఘటనలు వెలుగు చూస్తుండగా ఈనెల 22వ తేదన(గురువారం) రాత్రి మరింత శృతి మించింది. బీబీనగర్ మండల కేంద్రంలో అనుమానాస్పదంగా తిరుతున్న వ్యక్తిని పట్టుకుని పిల్లలను కిడ్నాప్ చేసేందుకు వచ్చాడేమో నని భ్రమించి రక్తం చిందేలా దాడిచేశారు. కాళ్లు, చేతులను తాళ్లతో బంధించి పోలీసులకు అప్పగించగా వారి విచారణలో వీరు మానసిక స్థితి సరిగా లేని వ్యక్తులుగా తేలింది. ఇతర రాష్ట్రాల నుంచి దొంగలు, దొంగల ముఠాలు గ్రుపూలు గ్రుపూలుగా గ్రామాల్లో సంచరిస్తూ దొంగతనాల కు పాల్పడుతూ మనుషులను చంపుతున్నారని, చిన్న పిల్లలను ఎత్తుకుని పోతున్నారని వదంతులు సోషల్ మీడియా లో ప్రచారమవుతున్నాయి. ఈ విష ప్రచారాలు పల్లెల్లోని ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి.

## కార్యదర్శులపైనే భారం...

**దుబ్బాక :** సర్పంచుల పదవీ కాలం ముగియడంతో గ్రామ పంచాయతీల నిర్వహణ బాధ్యత మొత్తం కార్యదర్శులపైనే పడింది. పంచాయతీల ఆదాయానికి మించి నిర్వహణ ఖర్చులు ఉంటున్నాయి. అయితే దాదాపు ఏడాదిగా ప్రభుత్వం పంచాయతీలకు నిధులు ఇవ్వకపోవడంతో సర్పంచులే ఎలాగోలా నెట్టుకొచ్చారు. ఇప్పుడు వారి పదవీకాలం ముగియడంతో కార్యదర్శులే అప్పులు చేసి, పంచాయతీలను నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం ప్రత్యేకాధికారులను నియమించినా ప్రేక్షక పాత్ర వహిస్తుండడంతో భారం మొత్తం కార్యదర్శులపైనే పడింది. జిల్లాలో మొత్తం 499 గ్రామాలున్నాయి. అందులో మూడు కేటగిరిలుగా 328 మంది రెగ్యూలర్ పంచాయతీ కార్యదర్శులు, 68 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులు (రెగ్యూలర్ కావల్సినవారు), 32మంది ఔట్‌సోర్సింగ్ కార్యదర్శులు పని చేస్తున్నారు. సర్పంచుల పదవీకాలం ఈ నెల 1న ముగిసింది. అంతకు 7 నెలల ముందు నుంచే సర్పంచులకు చెక్కుల ద్వారా చెల్లింపులను గత ప్రభుత్వం నిలిపివేసింది. అప్పటి నుంచి సర్పంచులు కూడా గ్రామాల్లో సమస్యల పరిష్కారంపై చేతులేత్తేశారు. గ్రామాల్లో లెక్కకు మించి తాము ఖర్చు చేసినా బిల్లులు రావడం లేదని పనులను చేపట్టడం నిలిపేశారు. దీంతో గ్రామంలో తప్పనిసరిగా వినియోగించాల్సిన ట్రాక్టర్ డీజిల్, పారిశుధ్య నిర్వహణ, నర్సరీ, డంపింగ్ షెడ్ నిర్వహణ, పల్లెప్రకృతి వనాలు, శ్మశానవాటికల నిర్వహణ, తాగునీటి సరఫరా, ట్యాంకుల క్లోరినేషన్ బాధ్యతలను గ్రామకార్యదర్శులే చేపట్టాల్సిన పరిస్థితి వచ్చింది. గ్రామపంచాయతీకి రావల్సిన పన్నుల వసూళ్లు అంతంత మాత్రంగానే ఉన్నా పనుల నిర్వహణకు తప్పని పరిస్థితిలో పంచాయతీ కార్యదర్శులే అప్పులు చేయక తప్పలేదు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాల్సిన నిధులను బీఆర్ఎస్ హయాంలో 20 నెలలుగా విడుదల చేయలేదు. ఎస్ఎఫ్‌సీ గ్రాంట్ ద్వారా జనాభా ప్రాతిపదికన రూ.68వేలు చిన్న గ్రామపంచాయతీకి అందాలి. అందులోనే సిబ్బంది జీతాలు, కరెంటు బిల్లులు, ట్రాక్టర్ డీజిల్, బ్లీచింగ్‌పౌడర్ కొనుగోలు, వీధిదీపాల నిర్వహణ ఖర్చులు చెల్లించాల్సి ఉంటుంది. 20 నెలల నుంచి గత ప్రభుత్వం నిధులను విడుదల చేయకపోవడంతో కొన్నాళ్లు గ్రామసర్పంచులే అప్పులు చేసి నిర్వహణ చేపట్టారు. వారికి కూడా గత ఏడు నెలల నుంచి చెక్కుల ద్వారా చెల్లింపులు నిలిపేయడం, వారి పదవీకాలం ముగియడంతో గ్రామకార్యదర్శులే భారం మోయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అసలే జీతాలు రాని కార్యదర్శులకు ప్రభుత్వం స్పెషల్ డ్రైవ్ ద్వారా పారిశు ?ధ్య పనుల నిర్వహణ చేపట్టాలని హుకూం జారీ చేసింది. స్పెషల్ డ్రైవ్ కింద మురికి కాలువలు, తాగునీటి పైపులైన్లు, ప్రభుత్వ కార్యాలయాలను శుభ్రపరచడం, దోమల మందు పిచికారి చేయడంతో పాటు ప్రత్యేకంగా కూలీలను సమకూర్చి కూలీ చెల్లించాల్సి ఉంటుంది. చిన్న గ్రామపంచాయతీలకు సుమారు రూ.15 వేల వరకు స్పెషల్ డ్రైవ్‌కు ఖర్చయితే, ప్రజాపాలన ద్వారా రూ.10వేలను మాత్రమే ప్రభుత్వం చెల్లించింది. భోజనాల ఖర్చులు, నిర్వహణ ఖర్చులు, రోజువారి నిర్వహణకు చెల్లించలేదు. గృహజ్యోతి సర్వే, ఐహెచ్‌హెచ్‌ఎల్ (మరుగుదొడ్ల సర్వే)తో పాటు పలు పనులు చేపట్టినప్పటికీ నిర్వహణ ఖర్చులను చెల్లించలేదు. చిన్న గ్రామపంచాయతీల్లో సిబ్బంది జీతాలు కూడా సకాలంలో చెల్లించకపోవడంతో చాలా చోట్ల వారి నుంచి సహాయ నిరాకరణ ఎదురైంది. గ్రామానికి వివిధ శాఖల నుంచి కేటాయించిన స్పెషల్ అధికారులు కేవలం ప్రేక్షక పాత్ర వహిస్తుండడంతో కార్యదర్శులే అప్పులు చేసి అన్ని ఖర్చులు భరించాల్సిన పరిస్థితి ఏర్పడింది. పంచాయతీ కార్యదర్శులకు జీతాలు చెల్లించినప్పటికీ.. నాలుగు నెలలుగా ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శి ఉద్యోగులకు జీతాలు చెల్లించడం లేదు. ప్రభుత్వం సదరు ఏజెన్సీకీ ఒక్కో కార్యదర్శి పేర రూ.18,200 వరకు చెల్లించినా.. కార్యదర్శికి కేవలం రూ.12,561 మాత్రమే ఏజెన్సీ నుంచి చెల్లిస్తున్నారు. అవి కూడా నాలుగు నెలల నుంచి రాకపోవడంతో వారికి ఇబ్బందులు తప్పడం లేదు. జూనియర్ కార్యదర్శులకు కూడా గత నెల జీతం చెల్లించలేదు. జీతాలు కూడా రాకపోవడంతో గ్రామపంచాయతీల భారం మోయలేని పరిస్థితి ఏర్పడింది.

# ఇజ్రాయెల్ ఎంబసీ వద్ద నిప్పంటించుకొని ఎయిర్ ఫోర్స్ ఉద్యోగి మృతి



**వాషింగ్టన్ :** గాజాలో ఇజ్రాయెల్ చేస్తున్న దాడులకు నిరసన తెలుపుతూ నిప్పంటించుకున్న అమెరికా ఎయిర్ ఫోర్స్ ఉద్యోగి మరణించాడు. సోమవారం ఈ విషయాన్ని పెంటాగన్ వర్గాలు ఓ ప్రకటనలో పేర్కొన్నాయి.ఆదివారం రాత్రి ఇజ్రాయెల్ ఎంబసీ ముందు మంటలు చెలరేగినట్లు ఫైర్ సిబ్బందికి సమాచారం అందింది. వెంటనే స్పందించిన ఫైర్ సిబ్బంది ఇజ్రాయెల్ ఎంబసీ వద్దకు చేరుకున్నారు.అక్కడ ఓ వ్యక్తి తనకు తాను నిప్పు పెట్టుకోవటం వల్ల మంటల్లో చిక్కుకున్నాడు. మంటలు ఆర్పిన ఫైర్ సిబ్బంది... అతనికి తీవ్రమైన గాయాలు కావటంతో స్థానిక ఆస్పత్రికి తరలించారు. అతని పరిస్థితి విషమంగా ఉ?న్నట్లు ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. చికిత్స అందిస్తున్న సమయంలో అతను మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.'పాలస్తీనాను విడిచిపెట్టండి'.. 'మారణహోమంలో పాలుపంచుకోవద్దు'.. అంటూ నినాదాలు చేస్తూ సదరు వ్యక్తి తనకు తాను నిప్పంటించుకున్నాడు. దీనికి సంబంధించిన వీడియో సోషల్‌మీడియా వైరల్‌గా మారింది. దీంతో అమెరికా ఎయిర్ ఫోర్స్ స్పందించి.. నిరసన తెలుపుతూ నిప్పుపెట్టుకొని మృతి చెందన వ్యక్తి తమ డిపార్టుమెంట్‌కు చెందిన ఆరోన్ బుష్నెల్ అని గుర్తించారు. అయితే అతను ఎయిర్ ఫోర్స్‌లో ఏ స్థాయికి చెందని ఉద్యోగి, ర్యాంక్ ఏంటి? వంటి వివరాలు తెలియజేడానికి నిరాకరించింది. మరోవైపు.. ఇజ్రాయెల్? ఎంబసీకి సంబంధించిన సిబ్బందికి ఈ ఘటనలో ఎటువంటి ప్రమాదం జరగలేదని ఎంబసీ అధికార ప్రతినిధి పేర్కొన్నారు.

# బిబిసి గాజా కవరేజిని నిరసిస్తూ లండన్‌లో వేలాదిమంది ప్రదర్శన

**లండన్ :** సాల్ఫోర్డ్‌లోని బిబిసి ప్రధాన కార్యాలయం వెలుపల వేలాదిమంది పాలస్తీనా కార్యకర్తలు ఆదివారం ప్రదర్శన నిర్వహించారు. తక్షణమే కాల్పుల విరమణ జరగాలని కోరుతూ పెద్దయెత్తున సాగుతున్న ఆందోళనలను, గాజాలో ఇజ్రాయిల్ సాగిస్తున్న యుద్ధానికి సంబంధించిని వాస్తవాలను కవర్ చేయకుండా బిబిస అనుసరిస్తున్న సాచివేత ధోరణిని వారు ఖండించారు. చారిటీ క్రియేటివ్ కైండ్‌నెస్ అనే సంస్థ నిర్వహించిన ఈ నిరసనకు వందలాది మంది చిన్నారులు నేతృత్వం వహించారు. గాజా శిధిలాల్లో వున్నవి ఇవే అంటూ వారు బొమ్మలు, బట్టలు, చెప్పులు కార్యాలయం బయట విడిచిపెట్టారు. 12వేల మందికి పైగా చిన్నారులు మరణించినా సరిగా వార్తలు ఇవ్వడం లేదని, మృతుల సంఖ్య తక్కువ చేసి చెబుతున్నారని బిబిసిపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలస్తీనీయులకు సంఘీభావంగా వారు గాలిపటాలు ఎగురవేశారు. గాజాకు చెందిన పాలస్తీనియన్లు కూడా ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ మారణకాండలో చనిపోయిన తమ కుటుంబ సభ్యుల ఫోటోలను ప్రదర్శించారు. మాంచెస్టర్ చిన్నారులు పాలస్తీనా చిన్నారులకు ఒక ఆశావాహ దృక్పథంతో




కూడిన సందేశాన్ని పంపారని గ్రేటర్ మాంచెస్టర్ ఫ్రెండ్స్ ఆఫ్ పాలస్తీనా అధ్యక్షుడు నోర్మా టర్నర్ ర్యాలీనుద్దేశించి మాట్లాడుతూ చెప్పారు. పాలస్తీనియన్ల తర్వాతి తరం వుండకూడదనే లక్ష్యంతోనే ఇజ్రాయిల్ ఉద్దేశ్యపూర్వకంగా చిన్నారులను లక్ష్యంగా చేసుకుంటోందని అన్నారు. ఈ చనిపోయిన వారే ఇజ్రాయిలీలో లేదా బ్రిటీషర్లో అయితే మానవాళిపై జరుగుతున్న అత్యంత ఆటవికమైన అకృత్యాలుగా మనం రిపోర్ట్ చేసి వుండేవారమని మాంచెస్టర్ పాలస్తీనా యాక్షన్‌కి చెందిన నిక్ బీస్లే విమర్శించారు.

# దక్షిణ కొరియాలో జూనియర్ డాక్టర్ల సమ్మె ఉధృతం



**సియోల్ :** ప్రభుత్వ వైద్య విధానానికి వ్యతిరేకంగా దక్షిణ కొరియాలో గత కొన్ని రోజులుగా సాగుతున్న జూనియర్ డాక్టర్ల సమ్మె మరింత ఉధృత రూపం దాల్చింది. సమ్మెను విరమించి వెంటనే విధుల్లో చేరాలని, లేకుంటే మూడేళ్ల జైలు శిక్ష, మూడు కోట్ల వోన్‌లు (18వేల పౌన్లు) జరిమానా విధించాల్సి వస్తుందని ప్రభుత్వం బెదిరించింది. అయితే ఈ బెదిరింపులను లెక్క చేయకుండా ప్రభుత్వం తన విధానాన్ని వెనక్కి తీసుకునేంతవరకు తమ పోరాటం ఆగదని జూనియర్ డాక్టర్లు తేల్చి చెప్పారు. 13వేల మంది సమ్మెలో ఉండగా, మరో 8వేల మంది ఉద్యోగాలకు దూరంగా ఉన్నారు. లక్షా నలభై వేల మంది డాక్టర్లతో కూడిన కొరియా మెడికల్ అసోసియేషన్ జూనియర్ డాక్టర్ల సమ్మెకు మద్దతు ప్రకటించింది. అయితే, సమ్మెలోకి ఇంకా దిగలేదు. జూనియర్ డాక్టర్ల సమ్మెతో దేశ వ్యాపితంగా వైద్య సేవలు స్తంభించాయి. వేలాది ఆపరేషన్లు నిలిచిపోయాయి. వైద్యుల కొరత తీవ్రంగా ఉండడంతో వేతనాలు ఎక్కువ డిమాండ్ చేస్తున్నారంటూ ప్రభుత్వం ఎక్కువ మంది వైద్య విద్యార్థులను రిక్రూట్ చేసుకోవాలని యోచిస్తోంది. మెడికల్ కాలేజీలకు సరైన మౌలిక సదుపాయాలు కల్పించకుండా, అవసరమైన నిధులు కేటాయించకుండా ప్రభుత్వం సీట్లు పెంచడం వల్ల వైద్య విద్యలో నాణ్యత పడిపోతుందని జూనియర్ డాక్టర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే ప్రభుత్వ వైద్య విద్య విధానం లోపభూయిష్టంగా ఉందని, దీనిని మార్చాలని వారు కోరుతున్నారు.

# పంజాబ్ తొలి మహిళా సిఎంగా చరిత్ర సృష్టించిన మర్యమ్ నవాజ్



పాకిస్తాన్‌లోని పంజాబ్ రాష్ట్రానికి తొలి మహిళా సిఎంగా పాకిస్తాన్ ముస్లిం లీగ్- నవాజ్ (పిఎంఎల్-ఎన్) పార్టీ అభ్యర్థి మర్యమ్ నవాజ్ చరిత్ర సృష్టించారు. ఆమె పంజాబ్ అసెంబ్లీలో తన ప్రత్యర్థి సున్నీ ఇత్తెహాద్ కౌన్సిల్ (ఎస్ఐసి)కి చెందిన రాణా అఫ్తాబ్‌పై ఆమె విజయం సాధించింది. అసెంబ్లీలో ఎస్ఐసి సభ్యుల బహిష్కరణ కారణంగా రాణా అఫ్తాబ్‌కి ఒక్క ఓటూ పడలేదు. దీంతో 220 ఓట్లను సాధించి.. పూర్తి మెజారిటీతో మర్యమ్ సిఎంగా ఎన్నికయ్యారు. కాగా, ఈరోజు కొత్తగా ఎన్నికైన స్పీకర్ మాలిక్ అహ్మద్‌ఖాన్ అధ్యక్షతన జరిగిన పంజాబ్ అసెంబ్లీ సెషన్‌లో సున్నీ ఇత్తెహాద్ కౌన్సిల్ (ఎస్ఐసి)కి చెందిన ప్రతిపక్ష సభ్యులు అసెంబ్లీని వాకౌట్ చేశారు. అసెంబ్లీని బహిష్కరిస్తున్న సభ్యులను తిరిగి అసెంబ్లీకి వచ్చేలా ఒప్పించేందుకు స్పీకర్ ఖాన్ ఖవాజా సల్మాన్ రఫీక్, సల్మాన్ నజీర్, సమీవుల్లా, ఖలీల్ తాహిర్ సింధులతో సహా ఒక కమిటీని ఏర్పాటు చేశారు. సిఎం అభ్యర్థిగా మర్యమ్ నవాజ్‌ని స్పీకర్ ప్రకటించారు. అయితే పిఎంఎల్-ఎన్ పార్టీకి అసెంబ్లీలో తగినంతమంది సభ్యుల మెజారిటీ ఉండడం వల్ల ఆమె తన ప్రత్యర్థి రాణా అఫ్తాబ్‌పై గణనీయమైన మెజారిటీతో విజయం సొంతం చేసుకున్నారు. మర్యమ్ నవాజ్ పాకిస్తాన్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ కుమార్తె.

# యూపీలో రాజ్యసభ ఎన్నికల ఉత్కంఠ



ఉత్తరప్రదేశ్‌లో పది రాజ్యసభ స్థానాలకు ఎన్నికలకు ముందు రాష్ట్ర రాజకీయాల్లో ఉత్కంఠ నెలకొంది. సమాజ్ వాది(ఎస్పీ) పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ ఏర్పాటు చేసిన సమావేశానికి ఎనిమిది మంది ఎమ్మెల్యేలు హాజరుకాలేదు.వీరిలో ఎస్పీని వీడి బీజేపీలో చేరిన ఎమ్మెల్యేలు రాకేశ్ పాండే, అభయ్ సింగ్, రాకేష్ ప్రతాప్ సింగ్, మనోజ్ పాండే, వినోద్ చతుర్వేది, మహారాజీ ప్రజాపతి, పూజా పాల్, పల్లవి పటేల్ ఉన్నారు. దీంతో ఎస్పీలో చీలికలు వచ్చాయనే ఊహాగానాలు జోరందుకున్నాయి. అయితే కొన్ని కారణాలతో ఈ ఎమ్మెల్యేలు సమావేశానికి రాలేకపోయారని, ఈ విషయాన్ని ముందుగానే పార్టీ అధిష్టానానికి తెలియజేశామని ఎస్పీ నేతలు చెబుతున్నారు. ఈ ఎమ్మెల్యేలంతా నేడు (మంగళవారం) జరిగే రాజ్యసభ ఎన్నికల్లో ఓటు వేయనున్నారు. మరోవైపు బీజేపీ దాని మిత్రపక్షాల ఎమ్మెల్యేలకు లోక్ భవన్ ఆడిటోరియంలో శిక్షణ సమావేశాన్ని నిర్వహించింది. సాయంత్రం ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సమక్షంలో పార్టీ ఎన్నికల వ్యూహాన్ని ఖరారు చేశారు. బీజేపీ ఓటింగ్ శిక్షణ సమావేశానికి మిత్రపక్షాలైన అప్నా దళ్ (ఎస్), నిషాద్ పార్టీ, సుభాఎస్పీ నేతలు, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. సరైన ఓటింగ్ విధానాన్ని అధికారులు వారికి వివరించారు.

# రాయ్‌బరేలీపైనా కాంగ్రెస్ అనాసక్తి?



ఇటీవల కాంగ్రెస్ సీనియర్ అధినేత్రి సోనియా గాంధీ తాను లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడం లేదని, రాజ్యసభ ద్వారా పార్లమెంట్‌కు చేరుకుంటానని ప్రకటించినప్పటి నుంచి ప్రియాంక గాంధీ రాయ్‌బరేలీ నుంచి పోటీ చేసే అవకాశం ఉందనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే ప్రియాంక గాంధీ తాను రాయ్‌బరేలీ నుంచి పోటీ చేస్తున్నట్లు ఇంకా స్పష్టం చేయలేదు. తాజాగా మీడియాకు అందిన సమాచారం ప్రకారం ఇటీవల ప్రియాంక సన్నిహితులు ఆమెను కలిసి, ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించాలా? వద్దా? అని అడిగినప్పుడు, ఆమె వారితో వద్దని చెప్పారని, అలాగే ఎటువంటి సూచనలు కూడా చేయలేదని తెలుస్తోంది. మరోవైపు ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ఎఐసీసీ) ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ యూపీలో తన సోదరుడు రాహుల్ భారత్ జోడో న్యాయ యాత్ర ప్రారంభించినప్పుడు హాజరుకాకపోవడం గమనార్హం.స్వాతంత్రానంతరం (1952) జరిగిన తొలి ఎన్నికల్లో గాంధీ కుటుంబ సభ్యుడు ఫిరోజ్ గాంధీ రాయ్ బరేలీ నుంచి పోటీ చేశారు. ఆయన నెహ్రూ కుటుంబానికి అల్లుడు, ఇందిరాగాంధీకి భర్త కావడంతో ఎన్నికల్లో సునాయాసంగా విజయం సాధించారు. తదుపరి ఎన్నికల్లో కూడా రాయ్‌బరేలీ నుంచి ప్రాతినిధ్యం వహించారు. ఆ తర్వాత కూడా గాంధీ కుటుంబీకులే ఈ సీటుపై ఆధిపత్యం కొనసాగించారు.

# శాస్త్ర ప్రగతికి మూఢత్వ చెదలు!

ప్రకృతి రహస్యాలను ఛేదించి మానవ ప్రగతికి బాటలు వేసేది సైన్స్. సమాజ అభివృద్ధికి సైన్స్‌కి మధ్య విడదీయరాని సంబంధం ఉంది. ఈ క్రమంలో భారత దేశం కూడా విజ్ఞాన శాస్త్రంలో తనదైన శైలిలో ముందుకెళ్తున్నది. మన సైన్సును ప్రపంచ వ్యాప్తం చేసిన మొట్టమొదటి పరిశోధన 'రామన్ ఎఫెక్ట్'. భారతీయ శాస్త్రవేత్త సి.వి రామన్ ఫిబ్రవరి 28న కనుగొన్న కాంతిపై పరిశోధన ఇదీ. దీనికిగాను ఆయనకు నోబెల్ ప్రైస్ పొందారు. ఈ సందర్భంగా 'జాతీయ విజ్ఞాన దినోత్సవ' (నేషనల్ సైన్స్ డే) ప్రతి ఏటా భారత ప్రభుత్వం నిర్వహిస్తుంది. ఈ ఏడు 'వికసిత్ భారత్ కోసం దేశీయ సాంకేతికత' అనే ఇతివృత్తంతో నిర్వహిస్తున్నారు. నేడు కృత్రిమ మేధ, రోబోటిక్, మెసెన్ లర్నింగ్, డాటా అనలిటిక్స్ వంటి ఆధునిక సాంకేతికతతో ప్రపంచం దూసుకుపోతుంది. మరోవైపు ఈ సాంకేతికతను భారత దేశం కూడా అందిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నది. ఇప్పటికే మన దేశం అంతరిక్ష రంగంలో అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడుతున్నది. అంతేకాకుండా సేవా రంగం, ఔషధ రంగంలో క్రియాశీలక పాత్ర పోషిస్తుంది. ఇటీవల 2023లో 'ఇస్రో' చంద్రయాన్- 3 విజయవంతం కావడం శాస్త్రరంగంలో భారత్ సాధించిన గొప్ప విజయం అనవచ్చు. తరువాత కొంత కాలానికే భారత దేశపు ప్రతిష్ఠాత్మక ఆదిత్య -ఎల్1 ప్రయోగం కూడా విజయవంతంగా ముగియడం మరొక విజయంగా చెప్పుకోవచ్చు. మన దేశ వైజ్ఞానిక ప్రభను అంతర్జాతీయ సూచికలు సైతం నిర్ధారిస్తున్నాయి. గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్ (%+××%)2023 లో మొత్తం 132 దేశాలలో భారత దేశం 40వ స్థానాన్ని నిలుపుకుంది. వరల్డ్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ ఆర్గనైజేషన్ (డబ్లుఐపిఓ) నివేదిక 2022 ప్రకారం ప్రపంచంలోని రెసిడెంట్ పేటెంట్ ఫైలింగ్ కార్యకలాపాల పరంగా భారతదేశం 7వ స్థానంలో ఉంది. వైజ్ఞానిక పరిశోధన పత్రాల ప్రచురణలో ఇండియా ప్రపంచంలోనే 3వ స్థానానికి చేరుకుందని ఇటీవల పార్లమెంట్ స్థాయి సంఘం పేర్కొన్నది. ఇదంతా కూడా దేశీయంగా సైన్సు ప్రగతికి నిదర్శనం అని చెప్పవచ్చు. కానీ ఇటీవల ప్రభుత్వం నిర్ణయాలు శాస్త్రీయ ప్రగతిని నిరుత్సాహపరిచే విధంగా ఉన్నాయి. దేశంలో శాస్త్ర పరిశోధనలకు అవసరమై నిధుల కేటాయింపును పర్యవేక్షించేందుకు 'నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్'ను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం చట్టం చేసింది. దీనికి ఆశించిన స్థాయిలో బడ్జెట్ కేటాయింపులు జరగడం లేదు. ఇదిలా ఉంటే దశాబ్దాలుగా పని చేస్తున్న విజ్ఞాన్ ప్రసార్‌ను 2023 లో మూసివేశారు. ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్ (ఐఎస్‌సిఎ)కు నిధుల కేటాయింపులు తగ్గించారు. ఈ సంస్థ ఆధ్వర్యంలోనే ఏటా జాతీయ సైన్స్ కాంగ్రెస్ సమావేశాలు జరుగుతాయి. ఇటీవల సైన్స్‌రంగంలో ఇచ్చే పలు అవార్డులను రద్దు చేశారు. డార్విన్ జీవ పరిణామ క్రమాన్ని వివరించే పాఠాలను పుస్తకాల్లోంచి తొలగించారు. ఇవి విజ్ఞాన శాస్త్ర అభివృద్ధికి గొడ్డలి పెట్టు లాంటివి నిర్ణయాలు. మరోవైపు సైన్స్ అండ్ టెక్నాలజీ రంగానికి ప్రస్తుతం కేటాయిస్తున్న నిధులు స్థూల జాతీయ ఉత్పత్తిలో ఒక శాతం కూడా ఉండడం లేదు. ఏ దేశ ప్రగతైన పరిశోధన, అభివృద్ధిపైన ఆధారపడి ఉంటుంది. కానీ, భారత దేశం ఆధునికంగా ఎంతో పురోగతి సాధించినప్పటికీ.. నేటికీ మన సైన్సును మత పెద్దల ఆచారాలు, విధానాలే శాసిస్తున్నారు. వీరికి ఇచ్చినంత విలువ మన శాస్త్రవేత్తలకు, వారి ఆవిష్కరణలకు ఇవ్వడం లేదు. మనిషి వైజ్ఞానిక ఫలాలు అనుభవిస్తూనే%ౌా% అంధత్వంలోకి జారుకుంటున్నాడు. విద్యావంతులలో శాస్త్రీయ వైఖరి లోపించడం, మితిమీరిన మతవిశ్వాసాలు, అశాస్త్రీయ బోధనలు, ప్రభుత్వ విధానాలు, మీడియా ప్రకటనలు ప్రజల్ని మూఢత్వ దిశగా ప్రేరేపిస్తున్నాయి. ఇటీవల రంగురాళ్లు ధరించడం, సంఖ్యా శాస్త్రం ఆధారంగా పేర్లు మార్చుకోనే వారి సంఖ్య పెరిగింది. ఇటీవల ఆధునిక, సనాతన భావజాలాల చర్చ కొనసాగుతుంది. ప్రజల్లో ప్రశ్నించేతత్వం లోపిస్తుంది. ఐఐటి లాంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో సైతం అశాస్త్రీయ ప్రచారం జరుగుతుంది. భూత వైద్యానికి, అతీంద్రియ శక్తులకు ఆదరణ పెరుగుతుంది.సమాజ అభివృద్ధికి మూలం విజ్ఞానశాస్త్రవే. కావున విద్యాసంస్థల్లో శాస్త్రీయ ప్రగతిశీల విద్య అభ్యసనం జరగాలి. ప్రభుత్వాలు హేతుబద్ధ, శాస్త్రీయ ఆలోచన విధానాలను ప్రోత్సహించాలి.అంతేకాకుండా సైన్స్ ప్రచార సంస్థలు కూడా ఆ దిశగా కృషీ చేయాలి.అప్పుడే దేశంలో వేళ్ళానుకొని ఉన్న సామాజిక రుగ్మతలను నిర్మూలించవచ్చు. మన విశ్వవిద్యాలయాలు పరిశోధన కేంద్రాలుగా ఎదగడానికి కావాల్సిన వాతావరణాన్ని కల్పించాలి.ఇవి నవ కల్పనలకు నాంది పలుకాలి. యువతను పరిశోధన వైపు ఆకర్షించే విధంగా ప్రభుత్వం ప్రోత్సహించాలి.దీని కోసం శాస్త్ర సాంకేతిక రంగాలకు బడ్జెట్‌లో తగినన్ని నిధులు కేటాయించాలి. సైన్సు సత్యాలు విశ్వవ్యాపితం. అవి జాతీయ సరిహద్దులకు పరిమితం కావు.మతాల అడ్డుగోడల మధ్య బంధీలు కావు. కుల విభజనలకు లొంగవు. కావున శాస్త్రీయ పురోగతివైపు ప్రతి ఒక్కరం అడిగేద్దాం. అప్పుడే నూతన ఆవిష్కరణతో వైజ్ఞానిక విప్లవానికి నాంది పడుతుంది. మన సైన్సును ప్రపంచ వ్యాప్తం చేసిన మొట్టమొదటి పరిశోధన 'రామన్ ఎఫెక్ట్'. భారతీయ శాస్త్రవేత్త సి.వి రామన్ ఫిబ్రవరి 28న కనుగొన్న కాంతిపై పరిశోధన ఇదీ. దీనికిగాను ఆయనకు నోబెల్ ప్రైస్ పొందారు. ఈ సందర్భంగా 'జాతీయ విజ్ఞాన దినోత్సవ' (నేషనల్ సైన్స్ డే) ప్రతి ఏటా భారత ప్రభుత్వం నిర్వహిస్తుంది. భారతీయ శాస్త్రవేత్త సి.వి రామన్ ఫిబ్రవరి 28న కనుగొన్న కాంతిపై పరిశోధన ఇదీ. దీనికిగాను ఆయనకు నోబెల్ ప్రైస్ పొందారు.

# అన్నం తినడం వల్ల థైరాయిడ్ సమస్య పెరుగుతుందా..?



ఈ మధ్యకాలంలో చిన్న పెద్ద తేడా లేకుండా చాలామంది థైరాయిడ్ బారిన పడుతూ ఉన్నారు.థైరాయిడ్ సమస్య వల్ల అయితే కేవలం లావవడం,లేకపోతే చాలా సన్నగా అవ్వడం వంటివి జరుగుతూ ఉంటాయి. మరియు రక్తంలో ఇన్సులిన్ లెవల్స్ కూడా పెరిగే అవకాశం ఉంటుంది.స్త్రీలలో రుతుక్రమణ సమస్యలు మాతృత్వ సమస్యలు మొదలవుతాయి. థైరాయిడ్ సమస్య పిల్లలు ఎదుర్కొన్నట్టయితే వారు ఎదుగులా ఎదుగుదలను లోపం కనబడుతుంది. థైరాయిడ్ అన్నం తినడం వల్ల కూడా ఎక్కువ అవుతుందని చెబుతున్నారు ఆహార నిపుణులు. బియ్యంలో గ్లూటెన్ ప్రోటీన్ అధికంగా లభిస్తుంది.ఈ గ్లూటెన్ పదార్థం మన శరీరంలో ఉన్నప్పుడు థైరాయిడ్ సమస్య మరింత పెరుగుతుంది.అందుకే థైరాయిడ్ తో బాధపడేవారికి అన్నం తినకూడదని వైద్య నిపుణులు సూచిస్తూ ఉంటారు.ఇది శరీరంలో ప్రతిరోధకాలను తగ్గించి,క్రమంగా థైరాక్సిన్ హార్మోన్ సమస్యలను కలిగిస్తుంది.అదీగాక అన్నంలో ఉండే కార్బోహైడ్రేట్లు త్వరగా జీర్ణమవుతాయి.దీంతో ఎంత తిన్నా మనకు చాలా త్వరగా ఆకలిగా అనిపిస్తుంది. దీనితో కడుపు నిండేదాక తింటూనే ఉంటాము.అలా తినడం అస్సలు మంచిది కాదు.ఎందుకంటే కార్బోహైడ్రేట్లు రిలీజ్ చేసే శక్తి మన శరీరంలో కొవ్వు రూపంలో పేరుకుపోతుంది. దీనితో బరువును అమాంతం పెరుగుతుంది.ఈ కారణం చేతనే థైరాయిడ్ సమస్య ఉన్నవారు అన్నం తినొద్దని అంటారు.అంతే కాక బియ్యంలో క్యాల్షియం,మెగ్నీషియం, పొటాషియం వంటి మినరల్స్ కూడా తక్కువగా ఉంటాయి. ఇది శరీరంలో ప్రతిరోధకాలను తగ్గించి,క్రమంగా థైరాక్సిన్ హార్మోన్ సమస్యలను కలిగిస్తుంది.అదీగాక అన్నంలో ఉండే కార్బోహైడ్రేట్లు త్వరగా జీర్ణమవుతాయి.దీంతో ఎంత తిన్నా మనకు చాలా త్వరగా ఆకలిగా అనిపిస్తుంది.

# ఫీవర్ వస్తే పారాసెటమాల్ వేస్తున్నారా......

మనం అతిగా పనిచేసినప్పుడు మన శరీరం అలసిపోవడం అనేది చాలా కామన్. మన బాడీ అలసిపోయినప్పుడు నీరసంగా అనిపించడం, జ్వరం రావడం జరుగుతుంది. అయితే జ్వరం వస్తే ప్రతీ ఒక్కరూ షాప్‌కు వెళ్లడం పారాసెటమాల్ కొనుగోలు చేయడం వేసుకోవడం కామన్ అయిపోయింది. కొద్దిపాటి జ్వరం వచ్చినా.. అతిగా జ్వరం వచ్చినా ఈ ట్యాబ్ లెట్ వేసుకోవడం మాములు. అంతే కాకుండా కొందరు కీళ్లనొప్పులు, తలనొప్పి, ఒళ్లు నొప్పులకు కూడా పారాసెటమాల్ ట్యాబ్‌లెట్‌నే వాడుతారు. అయితే దీనిపై ఆరోగ్య నిపుణులు హెచ్చరికలు జారీ చేశారు. ఈ మెడిసన్‌ను అతిగా వాడటం వలన అనారోగ్య సమస్యలు చుట్టుముట్టే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. తాజాగా ఎడిన్‌బర్గ్ యూనివర్సిటీ చేసిన ఓ అధ్యయనం, పారాసెటమాల్ భద్రత గురించి ఆందోళనలను లేవనెత్తింది. ఎలుకలపై ప్రయోగాలు చేసిన ఈ పరిశోధనలో పారాసెటమాల్‌ను అధికంగా ఉపయోగించడం లేదా మోతాదుకు మించి వాడటం వల్ల కాలేయం దెబ్బతింటుందని తేలినట్లు వారు తెలిపారు.




# హార్మోన్ల అసమతుల్యతతో బాధపడుతున్నారా..



సంతోషంగా ఉండటం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని మనందరికీ తెలుసు. సంతోషంగా ఉండటానికి, హృదయనాళ ఆరోగ్యానికి మంచిది. దీనితో పాటు డిప్రెషన్, అధిక రక్తపోటు వంటి సమస్యల ప్రమాదం కూడా తక్కువగా ఉంటుంది.కానీ నేటి జీవనశైలి కారణంగా ప్రతివ్యక్తి ఏదో ఒక విధంగా ఒత్తిడిలో ఉంటున్నాడు. దీనితో పాటు సంతోషంగా ఉండటానికి శరీరంలో సంతోషకరమైన హార్మోన్ ఉండటం చాలా ముఖ్యం. శరీరంలో హ్యాపీ హార్మోను విడుదల కాకపోతే మనసు బాధగా ఉంటుంది. సంతోషకరమైన హార్మోన్లు అసమతుల్యత చెందితే, వ్యక్తికి మంచి అనుభూతి ఉండదు. అందువల్ల, శరీరంలో సరైన మొత్తంలో సంతోషకరమైన హార్మోన్ ఉండటం చాలా ముఖ్యం. డోపమైన్, సెరోటోనిన్, ఎండార్ఫిన్, ఆక్సిటోసిన్ అని పిలువబడే సంతోషకరమైన హార్మోన్లు శరీరంలో పెరిగినప్పుడు లేదా చురుకుగా మారినప్పుడు, అవి మొత్తం శరీరానికి సానుకూలంగా ఉన్నాయని రుజువు చేస్తాయి. ఈ హార్మోన్లు పెరగడం, తగ్గడం వల్ల ఆరోగ్యంలో మార్పులతో పాటు మూడ్ లో కూడా మార్పులు కనిపిస్తుంటాయి. ఈ హార్మోన్లు శరీరంలో విడుదలయితే మనస్సు ఆనందంగా, ప్రశాంతంగా ఉంటాయి. కొన్ని అలవాట్లు మంచి హార్మోన్లు విడుదలయ్యే అవకాశాలను పెంచుతున్నప్పటికీ శరీరంలోని అంతర్గత కారకాల పై హార్మోన్ల పెరుగుదల లేదా తగ్గుదల ఆధారపడి ఉంటుందని ఎండోక్రినాలజిస్ట్ లు చెబుతున్నారు. దీని కోసం మీరు వ్యాయామం చేయాలి. ప్రతిరోజూ కొంత సమయం పాటు సూర్యకాంతిలో బయటకు వెళ్లాలి.


# కందిపప్పును అతిగా తింటున్నారా..?



మన దేశంలో కందిపప్పుకు ఉన్న డిమాండ్ దేనికీ ఉండదు. ప్రతి ఒక్కరి ఇంట్లో కందిపప్పు అనేది తప్పనిసరిగా ఉంటుంది. ఏ చిన్న శుభకార్యం జరిగినా, కందిపప్పుతో పప్పు చారు చేస్తుంటారు.మరీ ముఖ్యంగా సమ్మర్‌లో చాలా మంది ఎక్కువగా సాంబార్ చేసుకోవడానికే ఆసక్తి చూపుతారు. ఎందుకంటే కందిపప్పుతో చేసే సాంబార్ చాలా రుచిగా ఉంటుంది.అలాగే కందిపప్పు ఆరోగ్యానికి చాలా మంచిది అంటారు. ఇందులో ఉండే ప్రొటీన్, ఫైబర్, అజీర్తి లాంటి సమస్యల నుంచి బయటపడేలా చేస్తుంది.

ఇక ఇది హెల్త్‌కు మంచిదని చాలా మంది కందిపప్పును అతిగా తింటుంటారు. అయితే కందిపప్పును ఎక్కువగా తినడం వలన అనారోగ్య సమస్యలు చుట్టుముట్టే అవకాశం ఎక్కువగా ఉంటుందంటున్నారు ఆరోగ్య నిపుణులు. పైల్స్ సమస్యతో బాధపడున్నవారు కందిపప్పును అతిగా తినడం వలన ఆ సమస్య మరింత పెరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందంట. అంతే కాకుండా ఇందులో పొటాషియం అధికంగా ఉంటుంది. అందువలన దీన్ని ఎక్కువగా తినడం వలన హైపర్ కలేమియా ఏర్పడుతుదంట. దీని ద్వారా కండరాల బలహీనత, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది. ఒక్కోసారి వాంతులు కూడా కావచ్చు. అలాగే కందిపప్పు మూత్రపిండాలపై కూడా తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది అంటున్నారు వైద్యులు.

# కడుపులో నులిపురుగులా..!



కడుపులో నులిపురుగులు అనేవి చాలా కామన్. చిన్న పిల్లల నుంచి పెద్దవారి వరకు ప్రతి ఒక్కరు ఈ సమస్యను ఎదుర్కొంటారు.నులి పురుగులు అనేవి పేగుల నుంచి పోషకాలను గ్రహించి అభివృద్ధి చెందే పరాన్న జీవులు ఈ వ్యాధి కారకాన్ని అస్కారియాసిస్ అని పిలుస్తారు. అయితే ఈ నులిపురుగులు ఆరోగ్యానికి అంత ప్రమాదకరం కాకపోయినప్పటికీ, ఇది ఆరోగ్యంపై ప్రభావాన్ని చూపిస్తుంది. దీని వలన రక్తహీనత, తరచూ ఆకలి దప్పులు, తలనొప్పి లాంటి లక్షణాలు కనిపిస్తాయి. అందువలన ఇలాంటి లక్షణాలు ఉన్నవారు వాటిని కడుపులో నుంచి బయటకు పంపించడానికి కొన్ని టిప్స్ పాటించాలంట. అవి ఏంటో ఇప్పుడు చూద్దాం.కడుపులో ఉన్న నులిపురుగులు పోవాలంటే, రెండు లేదా మూడు వెల్లుల్లి రెబ్బలను చెప్పుల కింద వేసుకుని నడవాలంట.

# పొట్ట శుభ్రం అవ్వాలంటే......?


ఈ రోజుల్లో చాలామంది జీర్ణ సంబంధిత సమస్యలతో బాధపడుతున్న విషయం తెలిసిందే. అందులో మోషన్ ఫ్రీ గా అవ్వకపోవడం ప్రధాన సమస్యగా మారిపోయింది. ఈ మోషన్ ఫ్రీగా అవ్వకపోవడం కారణంగా పొట్టనొప్పి నీరసంగా అనిపించడం, మూడ్ ఆఫ్ గా ఉంటాము.అయితే చాలామంది మోషన్ ఫ్రీగా అవ్వడం కోసం రకరకాల మెడిసిన్స్ ఉపయోగిస్తూ ఉంటారు.

అది కేవలం తాత్కాలికంగా మాత్రమే పనిచేస్తూ ఉంటుంది. కానీ ఇప్పుడు మేము చెప్పబోయే పండు తింటే చాలు మీ పొట్ట మొత్తం శుభ్రం అవ్వడం కాదు. ఆ పండు పేరు ఆలూ బకరా.ఇది కాన్స్టిపేషన్ అన్న వాళ్ళకి ఒక అద్భుతమైన వరం. మన బాడీలో నాచురల్ షుగర్ ఆల్కహాల్ ని ఇది పుట్టిస్తుంది. దీని పని ఏంటి అని అంటే మన పేగులు ఏవైతే ఉంటాయో వాటిలో మనం తినే ఆహారం ఏదైతే అది కొంత వేస్ట్ గా కొంత మంది వస్తోంది. ఈ పండు చూడడానికి ఎరుపు రంగులో ఉంటుంది. మనకి



జ్వరం వచ్చినప్పుడు నోరు టేస్ట్ బాగోన్నప్పుడు అది తింటే కాస్త నోరు టెస్ట్ మారుతుంది. అలాగే నోట్లోంచి నీళ్లు అనేవి ఊరతాయి అని చెప్పేసి ఎక్కువ శాతంగా మనం తీసుకుంటూ ఉంటాం. అది మీరు తీసుకున్నప్పుడు మీ నోట్ టేస్టు మీ నోట్లో లాలాజలం ఏదైతే జ్వరం అప్పుడు ఎందుకు పోతదో దాన్ని అది బాగా లాలాజలం అనేది ఊరిలాగా చేస్తుంది.

# స్కిన్‌లెస్ చికెన్ తింటున్నారా....?



పిల్లల నుంచి పెద్దల వరకు చికెన్‌ను ఎంతో ఇష్టంగా తింటారు. పట్టణాల్లో సండే వచ్చిందంటే చాలు ముక్క లేనిదే ముద్ద దిగదు. అయితే చికెన్ కోసం షాక్‌కు వెళ్లినప్పుడు 90 శాతం మంది కచ్చితంగా స్కిన్ లెస్ చికెన్ ఇవ్వమని అడుగుతారు. దుకాణాదారుడు కూడా విత్ స్కిన్ కావాలా? లేక స్కిన్ లెస్ కావాలా? అని అడుగుతారు.చికెన్ స్కిన్ తింటే కొవ్వు, కొలెస్ట్రాల్, గుండె ఆరోగ్యానికి మంచిది కాదని చాలా మంది చికెన్ స్కిన్ తినరు. అయితే ఇలాంటి వారి కోసం తాజాగా నిపుణులు ఏం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం.. చికెన్ చర్మం ఆరోగ్యానికి చాలా మంచిది. కానీ లిమిట్‌లో తినాలి. పూర్తిగా మాంసం తింటే అంతగా రుచి కూడా ఉండదు. కాబట్టి తోలుతో తింటే టేస్ట్‌తో పాటు హెల్త్‌కు కూడా చాలా మంచిందంటున్నారు నిపుణులు. కొవ్వు విషయానికొస్తే.. ఒక ఔన్స్ చికెన్ స్కిన్‌లో కేవలం 8 గ్రాముల అసంతృప్త కొవ్వు, 3 గ్రాముల సంతృప్త కొవ్వు ఉంటుంది. చర్మాన్ని పరీక్షించిన నిపుణులు అందులో మోనోఅన్‌శాచురేటెడ్ కొవ్వు (లేదా ఒలీక్ యాసిడ్) ఉన్నట్లు గుర్తించారు. ఈ యాసిడ్ యొక్క ప్రయోజనాల్లో ఒకటి కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. అంటే మనం ఇప్పటివరకు భయపడినట్లుగా ఇది కార్డియాక్ అరెస్ట్ ప్రమాదాన్ని పెంచదు.. తగ్గిస్తుంది.

# కొబ్బరి నీరు ప్రయోజనాలు.....!



కొబ్బరి నీరును సీజన్‌తో సంబంధం లేకుండా చిన్న పెద్ద ఎంతో ఇష్టంగా తాగుతుంటారు. ముఖ్యంగా ఎండాకాలం వచ్చిందంటే చాలు ఎక్కడ చూసిన కొబ్బరి కాయల బండ్లు దర్శనమిస్తుంటాయి. ఎండ వేడిని తట్టుకునేందుకు చాలా మంది సమ్మర్‌లో కొబ్బరి నీటిని అధికంగా తీసుకుంటూ శరీరాన్ని డీహైడ్రేషన్‌కు గురి కాకుండా కాపాడుకుంటారు.అయితే ఇందులో ఉండే పోషకాలు పలు ప్రయోజనాలను కలిగిస్తాయి. అలాగే అనారోగ్య సమస్యలు రాకుండా కాపాడుతాయి. ఇందులో విటమిన్స్, అమైనో యాసిడ్స్, ఎంజైములు, యాంటీ ఆక్సిడెంట్లు ఉండి ఆరోగ్యానికి మేలు చేకూరుస్తాయి. అయితే కొబ్బరి నీరు తాగడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో ఇక్కడ తెలుసుకుందాం.లికొబ్బరి నీటిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు అలసటను తగ్గించి శక్తిని అందిస్తాయి. కాబట్టి ఉదయం తాగడం వల్ల రోజంతా యాక్టీవ్‌గా ఉంటారు. ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతుంది.

# అందం ఆరబోసిన.... రుహానీశర్మ రుహానీ శర్మ



తెలుగునాట ఇప్పుడు ఎక్కువగా చేస్తున్న నటి ఈ ముద్దుగుమ్మనే. సుశాంత్ హీరోగా వచ్చిన చిలసౌ చిత్రంతో తెలుగు ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఈ హిమాచల్ సుందరి ఆ తర్వాత హిట , నూటొక్క జిల్లాల అందగాడు, హర్, డర్టీ హరి వంటి చిత్రాలతో పాటు సంక్రాంతికి విడుదలైన సైంధవ్, మార్చిలో విడుదల కానున్న ఆపరేషన్ వాలంటైన్ చిత్రాలలోను నటించింది. గ్లామర్ విషయంలో ఎలాంటి మోహమాటం లేని ఈ అమ్మడు హీరోయిన్ గానే చేస్తా అని మడి కట్టుకోని కూర్చోకుండా వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ వెళ్తోన్న ఈ చిన్నది ప్రస్తుతం తెలుగులో బిజీ అర్టిస్ట్‌గా మారింది. ఆమె హీరోయిన్‌గా నటించిన శ్రీరంగ నీతులు త్వరలో విడుదల కానుండగా మరో నాలుగైదు చిత్రాలు, వెబ్ సిరీస్‌లు లైన్‌లో పెట్టింది. ఇక తను చేసే పాత్రల్లో అవసరమైతే అంతకుమించి అనేలా అంగాంగ ప్రదర్శనలు, ఇంటిమేట్ సన్నివేశాలలోనూ ఎలాంటి జంకు లేకుండా నటించడం ఈ అమ్మడి ప్రత్యేకత. ఇప్పటికే తన గ్లామర్ షోతో, బోల్డ్ యాక్టింగ్‌తో తనకంటూ సపరేటు అభిమాన వర్గాన్ని సంపాదించుకున్న రుహానీ. సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. విహారయాత్రల ఫొటోలను, షేర్ చేస్తూ కుర్రకారుకు నిద్రను దూరం చేస్తోంది. తాజాగా కాసేపటి క్రితంఅంతకుమించి అనేలాంటి ఫొటోలను షేర్ చేయగా ఆ ఫొటోలు సోషల్‌మీడియాకు పట్టిన బూజును దులిపేస్తున్నాయి.



# ప్రియుడితో అక్ష ప్రేమపెళ్లి

యువత', 'రైడ్' చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన అక్ష పార్దసాని పెళ్లి పీటలెక్కింది. తన ప్రియుడితో ఏడడుగులు వేశారు. బాలీవుడ్ సినిమాటోగ్రాఫర్ కౌశల్‌ని ఆమె ప్రేమ వివాహం చేసుకున్నారు. గతేడాది వీరి నిశ్చితార్థం జరగ్గా.. ఫిబ్రవరి 26న గోవాలో డెస్టినేషన్ వెడ్డింగ్ చేసుకున్నారు. ఈ ఫొటోలను షేర్ చేసిన అక్ష.. 'మా ప్రార్థనలు ఫలించాయి. మేమిద్దరం ఒక్కటయ్యాం. దేవుడి దయతో పాటు మా ఇరు కుటుంబాల ఆశీర్వాదాలు మాకెప్పుడూ ఉంటాయి' అని ఇన్ స్టాలో క్యాప్షన్ పెట్టారు. దీంతో నెటిజన్లు, సెలబ్రిటీలు నూతన జంటకు శుభాకాంక్షలు చెబుతున్నారు. వీరి వివాహంలో పెళ్లి కొడుకు ఎంట్రీ ఫన్నీగా ఉండడంతో నెటిజన్లు సరదా కామెంట్స్ పెడుతున్నారు. కౌశల్ సినిమాటోగ్రాఫర్ కావడంతో మండపానికి కెమెరా క్రేన్‌పై ఎంట్రీ ఇచ్చాడు. దీంతో ఈ వీడియోలు ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. 'కెమెరా మ్యాన్ అనిపించుకున్నావ్', 'డిఫరెంట్ థాట్ ఇది' అంటూ కామెంట్స్ పెడుతున్నారు. చిన్నతనంలోనే మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టిన అక్ష.. ఇప్పటి వరకు 75కు పైగా వాణిజ్య ప్రకటనల్లో నటించారు. సినిమాలపై ఆసక్తితో 2004లో 'ముసాఫిర్' అనే చిత్రంతో బాలనటిగా ఇండస్ట్రీలో అడుగుపెట్టారు. మలయాళ చిత్రం 'గోల్'తో హీరోయిన్ గా పరిచయమైంది. తెలుగులో 'యువత', 'రైడ్', 'కందిరీగ', 'బెంగాల్ టైగర్', 'డిక్టేటర్', 'రాధా' వంటి చిత్రాల్లో నటించి మెప్పించారు. దక్షిణాదిలో మొత్తం 16 కు పైగా సినిమాల్లో నటించారు. ప్రస్తుతం బాలీవుడ్‌లో పలు వెబ్ సిరీస్‌లతో బిజీగా ఉన్నారు.



# మహాభారతంతో మొదలు కానున్న కల్కి కథ

ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తున్న సోషియో ఫాంటసీ చిత్రం 'కల్కి 2898 ఏడీ' నిర్మాణం నుంచే ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నది. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ తుదిదశకు చేరుకుంది. మే 9న ప్రేక్షకుల ముందుకురానుంది. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్ గ్లింప్స్‌తో పాటు ఇటీవల విడుదల చేసిన 'జస్ట్ ది వార్మ్ అప్' వీడియోకు అద్భుతమైన స్పందన లభించింది. తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న చిత్ర దర్శకుడు నాగ్‌అశ్విన్ సినిమా టైటిల్‌తో పాటు కథాంశంలోని ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు. ఈ సినిమా కథ మహాభారత కాలంలో మొదలై 2898 కాలంలో ముగుస్తుందని చెప్పారు. గతంలో ప్రారంభమై భవిష్యత్తులో ముగుస్తుంది కాబట్టి ఈ టైటిల్ పెట్టామని తెలిపారు. ఆయన మాట్లాడుతూ '6000 సంవత్సరాల కాల వ్యవధిలో జరిగే కథ ఇది. భూత, భవిష్యత్ కాలాలను ఆవిష్కరిస్తూ ఓ సరికొత్త ప్రపంచాన్ని సృష్టించాం. ప్రతి సన్నివేశంలో భారతీయత ఉట్టిపడుతుంది. హాలీవుడ్ సైన్స్ ఫిక్షన్ చిత్రం 'బ్లేడ్ రన్నర్'తో ఈ సినిమాకు ఎలాంటి పోలికలు ఉండవు. ఈ సినిమా ఛాయలు ఏమాత్రం కనిపించకుండా జాగ్రత్తలు తీసుకున్నాం' అని చెప్పారు. ఈ చిత్రంలో అమితాబ్‌బచ్చన్, కమల్‌హాసన్, దీపికా పడుకోన్ వంటి అగ్ర తారలు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# శరవేగంగా గేమ్‌ఛేంజర్ నిర్మాణం




మార్చి 27న రానున్న అప్‌డేట్ స్టార్స్ బర్త్‌డే వేడుకలు అంటే అభిమానుల కోలాహలం మామూలుగా ఉండదు. అదే రోజు అభిమానులకు తమ చిత్రాల అప్‌డేట్‌లతో ట్రీట్ ఇస్తుంటారు స్టార్ హీరోలు. ప్రచార చిత్రాలు, ఫస్ట్ లుక్, గ్లింప్స్, సింగిల్స్ పేరుతో రకరకాల అప్‌డేట్స్ అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపుతుంటారు. మార్చి నెలలో రామ్‌చరణ్ పుట్టినరోజు వస్తోంది. ఈ సందర్భంగా ఆయన నటిస్తున్న చిత్రాలకు సంబంధించి హంగామా షురూ కానుంది. మార్చి 27న రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా 'గేమ్ ఛేంజర్' నుంచి తాజా అప్‌డేట్ రానుందని తెలుస్తోంది. శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా చిత్రీకరణ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది. సినిమాను ఈ ఏడాదిలోనే విడుదల చేయడానికి సన్నాహాలు జరుగు తున్నాయి. దసరా లేదా దీపావళి పండుగల సమయంలో విడుదల చేసే అవకాశం ఉందని నెట్టింట వార్తలు వైరల్ అవుతున్నాయి. అది ఎప్పుడనే విషయంపై చరణ్ పుట్టినరోజున స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే రామ్‌చరణ్ నటిస్తున్న గేమ్ ఛేంజర్' చిత్రానికి సంబంధించి పలు వార్తలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. 'గేమ్ ఛేంజర్' సినిమా గేమ్ ఛేంజింగ్ మూమెంట్ కానుందని, 'ఇందులో రామ్‌చరణ్ మాస్, క్లాస్, రగ్డ్, అఫీషియల్ ఇలా ఒక మనిషి జీవితంలో ఎన్ని రకాలుగా ఉండగలడో అన్ని రకాలుగా ఈ చిత్రంలో కనిపిస్తాడు' అని రచయిత సాయి మాధవ్ బుర్రా ఓ ఇంటర్వ్యూలో చెప్పిన వీడియో క్లిప్ ట్రెండ్ అవుతోంది. మరో నటి కారుణ్య గేమ్ ఛేంజర్ నెక్స్ట్ లెవల్‌లో ఉంటుందని తెలిపారు. ఈ చిత్రాన్ని శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. బ్లాక్‌బస్టర్ 'ఆర్ఆర్ఆర్' తర్వాత మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్ హీరోగా శంకర్ దర్శకత్వంలో ప్రస్తుతం గేమ్ చేంజర్ సినిమా రాబోతున్న సంగతి తెలిసిందే. ఈ పొలిటికల్ డ్రామాకి సంబంధించిన అప్‌డేట్‌ల కోసం రామ్‌చరణ్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం

చరణ్ పుట్టినరోజు సందర్భంగా మార్చి 27న గేమ్ ఛేంజర్ సినిమాను విడుదల చేసే అవకాశం ఉందని తెలిసింది. త్వరలో దీనిపై అధికారిక ప్రకటన రానుందట.
కాగా కియారా అద్వానీ ఈ చిత్రంలో కథానాయికగా నటిస్తుండగా, అంజలి, శ్రీకాంత్, ఎస్‌జె సూర్య, నవీన్ చంద్ర వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇక ఈ సినిమాలో రామ్ చరణ్ తన కెరీర్ లోనే బెస్ట్ లుక్‌లో కనిపించబోతున్నాడు. ఆర్ఆర్ఆర్ సినిమాలోని నాటు నాటు? పాటకి ఆస్కార్ వచ్చిన తర్వాత, రామ్ చరణ్ తేజ్ ఇమేజ్ గ్లోబల్ రేంజ్ కి వెళ్ళింది. అందుకే శంకర్ కూడా చరణ్ సినిమాని ఆ రేంజ్‌లోనే ప్లాన్ చేశాడు. మొత్తానికి భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాలో బరువైన

# ఆర్థిక క్రమశిక్షణ లేకపోతే తప్పదు భారీ మూల్యం




పొదుపులు, పెట్టుబడులు, రుణ నిర్వహణపై దృష్టి కేంద్రీకరించడం వల్ల వ్యక్తులు బలమైన ఆర్థిక పునాదిని ఏర్పాటు చేసుకోవచ్చు. ద్రవ్యోల్బణం, పెరుగుతున్న వడ్డీ రేట్లతో పాటు గృహ ఖర్చులు వంటి సవాళ్లు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో సమర్థవంతమైన నావిగేషన్ కోసం వృత్తిపరమైన ఆర్థిక సలహాలను కోరడం చాలా కీలకం. ఈ నేపథ్యంలో ఫైనాన్షియల్ ప్లానింగ్‌కు సంబంధించిన కీలక విషయాలను తెలుసుకుందాం. ప్రస్తుత ఆర్థిక ప్రపంచంలో ఆర్థిక స్థితిస్థాపకతకు సంబంధించిన ఆవశ్యకతను అతిగా చెప్పలేము. అనిశ్చితులు,ఆర్థిక మార్పులను నావిగేట్ చేయడం ఆర్థిక ప్రణాళికకు వ్యూహాత్మక విధానాన్ని కోరుతుంది. పొదుపులు, పెట్టుబడులు, రుణ నిర్వహణపై దృష్టి కేంద్రీకరించడం వల్ల వ్యక్తులు బలమైన ఆర్థిక పునాదిని ఏర్పాటు చేసుకోవచ్చు. ద్రవ్యోల్బణం, పెరుగుతున్న వడ్డీ రేట్లతో పాటు గృహ ఖర్చులు వంటి సవాళ్లు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో సమర్థవంతమైన నావిగేషన్ కోసం వృత్తిపరమైన ఆర్థిక సలహాలను కోరడం చాలా కీలకం. ఈ నేపథ్యంలో ఫైనాన్షియల్ ప్లానింగ్‌కు సంబంధించిన కీలక విషయాలను తెలుసుకుందాం.

**ప్రోయాక్టివ్ ఫైనాన్షియల్ ప్లానింగ్**

ఆర్థిక స్థితిస్థాపకతను నిర్మించడానికి వ్యూహాత్మక ప్రణాళిక, క్రమశిక్షణతో కూడిన పొదుపు, వివేకవంతమైన పెట్టుబడి తప్పనిసరి. చురుకైన చర్యలు తీసుకోవడంతో పాటు భవిష్యత్తులో ఆర్థిక సవాళ్లకు సంసిద్ధతను నిర్ధారిస్తుంది. ఎఫ్‌పీఎస్‌పీ నివేదిక ప్రకారం 80 శాతం మంది భారతీయ వినియోగదారులు వృత్తిపరమైన ఆర్థిక ప్రణాళిక తమ జీవన నాణ్యతను పెంచింది.అలాగే 75 శాతం మంది ఆర్థికంగా మరింత నమ్మకంగా ఉన్నారని నమ్ముతున్నారు. సాలిడ్ ఫౌండేషన్ పొదుపులు, పెట్టుబడులు, రుణ నిర్వహణ మధ్య పరస్పర చర్యను గుర్తించడం ఆర్థిక స్థితిస్థాపకతకు మూలస్తంభంగా ఉంటుంది. అనుకోని పరిస్థితుల్లో అత్యవసర నిధి కీలకమైన ఆర్థిక బఫర్‌గా పనిచేస్తుంది. సమర్థవంతమైన రుణ నిర్వహణకు సంబంధించిన అంతర్దృష్టులు స్థిరత్వంపై అధిక వడ్డీ రుణాల ప్రభావాన్ని కూడా గుర్తించుకోవాలి.

## బంగారం కొనడానికి ఇదే సూపర్ ఛాన్స్..!



బంగారం కొనుగోలు చేయాలనుకునే వారికి ఇదే మంచి సమయం అన్నట్లు తెలుస్తుంది. మూడు రోజులగా బంగారం ధరల్లో ఎటువంటి పెరుగుదల లేదు. అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలు పెరగడంతో బంగారం ధరల్లో మార్పులు వచ్చాయి.ఇంటర్నేషనల్ లో స్పాట్ గోల్డ్ ఔన్స్ కు 2032 డాలర్లుగా నమోదైంది. సిల్వర్ ఔన్స్ కు 22.50 డాలర్ల ట్రేడ్ అవుతోంది. 2024 ఫిబ్రవరి 27వ తేదీన ధరలు ఎలా ఉన్నాయంటే? బులియన్ మార్కెట్ ప్రకారం.. ఫిబ్రవరి 27న ఓవరాల్ గా 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.57,600గా నమోదైంది. 24 క్యారెట్ల పసిడి 10 గ్రాములకు రూ.62,840 గా ఉంది. ఫిబ్రవరి 24న 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.57,700తో విక్రయించారు. 10 గ్రాముల బంగారానికి సోమవారం కంటే మంగళవారం రూ.110 తగ్గింది. దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం.. న్యూఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.57,7400 ఉండగా.. 24 క్యారెట్ల గోల్డ్ రూ.62,930గా నమోదైంది. ఆర్థిక రాజధాని ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.57,590 కొనసాగుతోంది. 24 క్యారెట్లు రూ.62,830 పలుకుతోంది. చెన్నైలో 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.58,090 పలుకుతోంది. 24 క్యారెట్ల 10 గ్రాములకు రూ.63,370తో విక్రయిస్తున్నారు. బెంగుళూరులో 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.57,600 పలుకుతోంది. 24 క్యారెట్ల 10 గ్రాములకు రూ.62,840తో విక్రయిస్తున్నారు.


# సెమికండక్టర్ రేస్‌లో ఇండియా.....

సెమికండక్టర్ రంగంలో ప్రభుత్వం చేస్తున్న కృషి క్రమంగా ఫలిస్తోంది. ఈ రంగంలోకి 21 బిలియన్ డాలర్ల ప్రతిపాదనలు వచ్చాయి. ఇందులో విదేశీ చిప్ తయారీ సంస్థలు, దేశీయ సంస్థలు, విదేశీ సంస్థల భాగస్వామ్యంతో ఉన్న దేశీయ సంస్థలు ఉన్నాయి.ఇజ్రాయిల్‌కు చెందిన టవర్ సెమికండక్టర్ లిమిటెడ్ కంపెనీ భారత్‌లో 9 బిలియన్ డాలర్ల పెట్టుబడితో ప్లాంట్ పెట్టాలని ప్రతిపాదించింది. టాటా గ్రూప్ 8 బిలియన్ డాలర్ల పెట్టుబడితో చిప్ ఫ్యాబ్రికేషన్ యూనిట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. ఈ రెండు ప్లాంట్లు గుజరాత్‌లోనే ఏర్పాటు చేయనున్నట్లు ఈ కంపెనీలు ప్రకటించాయి. భౌగోళిక రాజకీయాల్లో సెమికండక్టర్ పరిశ్రమ కూడా కీలకంగా మారింది. చైనా, అమెరికా, జపాన్ దేశీయంగా దేశీయంగా ఉత్పత్తిని పెంచుకునేందుకు ఈ రంగంలో భారీ పెట్టుబడులు పెటడుతున్నాయి. భారత్ కూడా దేశీయంగా తయారీ రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. ఈ క్రమంలోనే అంతర్జాతీయ చిప్ తయారీ సంస్థలను ఆకర్షిస్తోంది. దేశీయంగానే సెమికండక్టర్‌ల (చిప్) ఉత్పత్తి పెరిగితే దిగుమతి భారం తగ్గడంతో పాటు దేశంలో పెరుగుతున్న మొబైల్ అసెంబ్లింగ్ కార్యకలాపాలకు ఊతం ఇస్తుందని భావిస్తుంది. దీంతో పాటు కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌ల తయారీని కూడా ప్రోత్సహిస్తున్నందున దేశీయంగానే చిప్‌ల తయారీ జరిగితే ఈ రంగంలోకి మరిన్ని పెట్టుబడులు వస్తాయని అంచనా వేస్తున్నారు. భారత్‌లో చిప్ మేకింగ్ ప్రోత్సహక స్కీమ్ ప్రకారం ఏదైనా ఆమోదించిన ప్రాజెక్ట్ వ్యయంతో కేంద్రం సగం భరిస్తుంది. ప్రభుత్వం దీన్ని పీఎల్ఐ స్కీమ్ కింద చేర్చింది. చిప్ తయారీ సంస్థలకు ప్రోత్సాహకాల కోసం ప్రభుత్వం 10 బిలియన్ డాలర్లు కేటాయించింది. ఈ




రంగంలో మన దేశం ఇంకా సరైన విజయం సాధించలేదు. దేశీయ సంస్థ వేదాంత రిసోర్సెస్, తైవాన్‌కు చెందిన ఫాక్స్‌కాన్ టెక్నాలజీస్ మధ్య సెమికండక్టర్ జాయింట్ వెంచర్ ప్రతిపాదన మొదట్లోనే రద్దయ్యింది.

# పెరిగిపోతున్న ఖర్చులు....!



**న్యూఢిల్లీ :** బిజెపి ప్రభుత్వ హయంలో ప్రజల వ్యయాలు పెరగడంతో పాటుగా ఆదాయాలు అమాంతం తగ్గిపోయాయి. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని అనేక కుటుంబాలు ఆర్థిక ఒత్తిడిలోకి జారుకుంటున్నాయి. 1999-2000 నుంచి 2022-23 మధ్య కాలంలోని నెలవారి తలసరి వినియోగదారుల వ్యయాలు (ఎంపిఇసి) గణంకాలే ఇందుకు నిదర్శనం. 2012-13 నుంచి 2022-23 మధ్య కాలంలో క్రమంగా పెరిగిన ద్రవ్యోల్బణానికి తోడు వేతనాల్లో గొప్పగా పెరుగుదల లేకపోవడంతో ప్రజలు అధ్వాన్న పరిస్థితులను ఎదుర్కొంటున్నారని వైర్ ఓ కథనం ప్రచురించింది. ఇది గత దశాబ్దంలో జీవన నాణ్యతలో అధ్వాన్నమైన తలసరి ప్రమాణంగా ఉంది. 2000-2001 నుండి 2011-12 మధ్య కాలంలో ఎంపిఇసిలో చెప్పుకోదగ్గ పెరుగుదల కనిపించింది. ఇది కుటుంబాలలో ఖర్చు చేసే శక్తిలో వేగవంతమైన పెరుగుదలను సూచించింది. ఆ తర్వాత 2011-12 నుండి 2022-23 వరకు ఎంపిఇసి పెరుగుతూనే ఉన్నప్పటికీ.. ఈ కాలంలో ఆదాయాలు అదే వేగంతో పెరగలేదు. ముఖ్యంగా కరోనా తర్వాత గ్రామీణ, పట్టణ ప్రాంతాల ఎంపిసిఇల్లో తీవ్ర వ్యత్యాసాలు ఉన్నాయి. ఆర్‌బిఐ వినియోగదారుల విశ్వాస సూచీ ప్రకారం.. ధరలు పెరగడం ద్వారా జనవరి 2023 నుండి జనవరి 2024 వరకు నిర్దిష్ట వ్యవధిలో వినియోగదారుల విశ్వాసంలో తగ్గుదల చోటు చేసుకుంది.

## టాప్ 8 సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.1.1 లక్షల కోట్లు లబ్ధి




గతవారం ట్రేడింగ్ ముగిసిన తర్వాత బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల్లో టాప్-10 సంస్థల్లో ఎనిమిది సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.1,10,106.83 కోట్లు పెరిగింది. వాటిలో రిలయన్స్ ఇండస్ట్రీస్ భారీగా లబ్ధి పొందింది. గతవారం బీఎస్ఈ-30 ఇండెక్స్ సెన్సెక్స్ 716.16 పాయింట్లు (0.97 శాతం) పెరిగింది. రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐసీఐసీఐ బ్యాంక్, భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ), ఐటీసీ, హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్) భారీగా లబ్ధి పొందాయి. మరోవైపు టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, ఇన్ఫోసిస్ సంయుక్తంగా రూ.38,477.49 కోట్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ కోల్పోయాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎం-క్యాప్ రూ.43,976.96 కోట్లు పుంజుకుని రూ.20,20,470.88 లక్షల కోట్లకు చేరుకున్నది. శుక్రవారం రిలయన్స్ షేర్ తాజా 52 వారాల గరిష్ట స్థాయి రూ.2,996.15లకు దూసుకెళ్లింది. ఐసీఐసీఐ బ్యాంక్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.27,012.47 కోట్లు పుంజుకుని రూ.7,44,808.72 కోట్లకు చేరుకుంది. భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) రూ.7,235.62 కోట్లు పెరిగి రూ.6,74,655.88 లక్షల కోట్లకు పెరిగింది. ఐటీసీ ఎం-క్యాప్ రూ. 8,548.19 కోట్లు పెరిగి రూ.5,13,640.37 కోట్ల వద్ద స్థిర పడింది. హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్) మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.4,534.71 కోట్లు పెరిగి రూ.5,62,574.38 కోట్ల వద్ద ముగిసింది. భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ) మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.4,149.94 కోట్లు పెరిగి రూ. 6,77,735.03 కోట్లకు చేరుకున్నది. తద్వారా ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్ స్థానాన్ని ఎస్బీఐ అధిగమించింది. దీంతో దేశంలోనే టాప్-5 కంపెనీల్లో ఒకటిగా ఉందని బీఎస్ఈ తెలిపింది. ఇక భారతీ ఎయిర్ టెల్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.3,855.73 కోట్లు పెరిగి, రూ.6,34,196.63 కోట్ల వద్ద స్థిర పడింది. హెచ్డీఎఫ్సీ బ్యాంక్ ఎం-క్యాప్ రూ.793.21 కోట్లు పెరిగాయి. మరోవైపు, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 27,949.73 కోట్లు తగ్గి రూ.14,66,030.97 కోట్లవద్ద నిలిచింది. ఐసీఐసీఐ బ్యాంక్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.27,012.47 కోట్లు పుంజుకుని రూ.7,44,808.72 కోట్లకు చేరుకుంది. భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) రూ.7,235.62 కోట్లు పెరిగి రూ. 6,74,655.88 లక్షల కోట్లకు పెరిగింది. ఐటీసీ ఎం-క్యాప్ రూ. 8,548.19 కోట్లు పెరిగి రూ.5,13,640.37 కోట్ల వద్ద స్థిర పడింది. హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్) మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.4,534.71 కోట్లు పెరిగి రూ.5,62,574.38 కోట్ల వద్ద ముగిసింది.

## డిస్నీ ఇండియాపై ముఖేష్ అంబానీ కన్ను



జియో సినిమా, కొన్ని ప్రాంతీయ ఛానల్స్ లో పెట్టుబడులు.. ఎన్ని ఉన్నప్పటికీ మీడియాపై ముకేశ్ అంబానికి గుత్తాధిపత్యం దక్కలేదు. ఇప్పటికీ ఈ మీడియా రంగంలో పెద్ద ప్లేయర్లుగా స్టార్, జీ గ్రూపులు కొనసాగుతున్నాయి. మీడియా రంగంలో వేలాది కోట్ల రూపాయల దందా జరుగుతుంటుంది. ఇందులో ఒక్కసారి క్లిక్ అయితే చాలు డబ్బు దానంతట అదే వచ్చిపడుతుంది. ముకేశ్ అంబానీ అందువల్లే దీనిపై ఫోకస్ చేశారు. ఇందులో పెద్ద ప్లేయర్ అయ్యేందుకు భారీ స్కెచ్ వేశారు. జీ, సోనీ విలీనం జరుగుతుందని.. దేశ మీడియా రంగాల్లో ఇది పెద్ద డీల్ అని ఇటీవల అందరూ అనుకున్నారు. ఏం జరిగిందో తెలియదు కానీ అది మధ్యలోనే ఆగిపోయింది. కానీ అనూహ్యంగా రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, వాల్ట్ డిస్నీ ఇండియా తమ మీడియా వ్యాపారాలను విలీనం చేయాలని నిర్ణయించుకున్నాయి. ఇది దేశ మీడియా రంగంలోనే భారీ విలీనమని నిపుణులు చెబుతున్నారు.

## భారత వాణిజ్య వేత్త చేతికి 'ఎలిజబెత్-2' మహారాణి రేంజ్ రోవర్ కారు.. ఇవీ కారు స్పెషాలిటీస్..!



ఒకనాడు 'రవి అస్తమించని సామ్రాజ్యా'నికి అధిపతి బ్రిటన్ మహారాణి ఎలిజబెత్-2 దర్జాయే వేరు. ఆమె ఎక్కడికైనా వెళ్లడానికి రేంజ్ రోవర్ కారును ఉపయోగించే వారు. ఇటీవలే ఆమె మరణించడంతో ఎలిజబెత్-2 రాణి వాడిన ఈ రేంజ్ రోవర్ కారును భారత వాణిజ్యవేత్త, పూనావాలా గ్రూప్ ఎండీ యోహాన్ పూనావాలా సొంతం చేసుకున్నారు. బ్రామ్లీ యాక్షనీర్స్ వెబ్‌సైట్‌లో ఈ కారు ధర రూ.2.25 కోట్ల పై చిలుకు (2,24,850 పౌండ్లు) పలుకుతుంది. ఎలాంటి వేలం ప్రక్రియ చేపట్టకుండానే యోహాన్ పూనావాలా ఈ కారును ప్రైవేట్‌గా కొనుగోలు చేసి సొంతం చేసుకున్నారు. ఎంత ధరకు సొంతం చేసుకున్నారన్న సంగతి వెల్లడించలేదు. అయితే, దివంగత మహారాణి ఎలిజబెత్-2 వినియోగించిన ఈ కారు రిజిస్ట్రేషన్ నంబర్‌ను ఇప్పటికీ కొనసాగిస్తుండటం ఆసక్తికర పరిణామం. విశేష చరిత్ర గల ఈ కారు సొంతం చేసుకున్నందుకు పూనావాలా ఆనందం వ్యక్తం చేశారు. తొలి రిజిస్ట్రేషన్ నంబర్ అలాగే కొనసాగించడం తనకు అదనపు బోనస్ అని తెలిపారు. ఎంతో అద్భుతమైన ఆటోమోటివ్ చరిత్ర గల కారు సొంతం చేసుకున్నందుకు సంతోషిస్తున్నానని ఆయన చెప్పారని ఓ ఆంగ్ల దినపత్రిక తెలిపింది. మామూలు పరిస్థితుల్లో రాజ కుటుంబం ఆధీనం నుంచి వెళ్లిపోయిన తర్వాత ఆ కారు నంబర్ మార్చేస్తారు. కానీ మరణించిన మహారాణి ఎలిజబెత్-2 వాడిన రిజిస్ట్రేషన్ నంబర్ ఓయూ16 ఎక్స్‌వీహెచ్ ఇప్పటికీ కలిగి ఉండటం అదనపు బోనస్ అని పూనావాలా తెలిపారు. ఐవరీ ఆపోలహల్స్టరీతో లోయర్ బ్లూ పెయింట్ వేసిన 2016 రేంజ్ రోవర్ ఎస్డీవీ8 ఆటోగ్రఫీ ఎల్‌డబ్ల్యూబీ కారు దాదాపు 18 వేల మైళ్లు ప్రయాణించింది. ఎలిజబెత్-2 మహారాణి వినియోగించడానికి వీలుగా ఈ రేంజ్ రోవర్ కారును డిజైన్ చేశారు. రహస్య లైటింగ్, పోలీస్ ఎమర్జెన్సీ లైటింగ్ సహా స్పెషల్ మార్పులు ఉన్నాయి. మహారాణి తేలిగ్గా కారు ఎక్కి దిగడానికి వీలుగా వెనుకభాగంలో గ్రాబ్ హ్యాండిల్స్ జోడించారు. ఇలా ఎలిజబెత్-2 రాణి కోసం మార్పులన్నీ యథాతథంగా కొనసాగించాలని భావిస్తున్నానని యోహాన్ పూనావాలా చెప్పారు. బ్రామ్లీ యాక్షనీర్స్ వెబ్‌సైట్‌లో ఈ కారు ధర రూ.2.25 కోట్ల పై చిలుకు (2,24,850 పౌండ్లు) పలుకుతుంది. ఎలాంటి వేలం ప్రక్రియ చేపట్టకుండానే యోహాన్ పూనావాలా ఈ కారును ప్రైవేట్‌గా కొనుగోలు చేసి సొంతం చేసుకున్నారు. ఎంత ధరకు సొంతం చేసుకున్నారన్న సంగతి వెల్లడించలేదు. విశేష చరిత్ర గల ఈ కారు సొంతం చేసుకున్నందుకు పూనావాలా ఆనందం వ్యక్తం చేశారు. తొలి రిజిస్ట్రేషన్ నంబర్ అలాగే కొనసాగించడం తనకు అదనపు బోనస్ అని తెలిపారు. ఎంతో అద్భుతమైన ఆటోమోటివ్ చరిత్ర గల కారు సొంతం చేసుకున్నందుకు సంతోషిస్తున్నానని ఆయన చెప్పారని ఓ ఆంగ్ల దినపత్రిక తెలిపింది. మామూలు పరిస్థితుల్లో రాజ కుటుంబం ఆధీనం నుంచి వెళ్లిపోయిన తర్వాత ఆ కారు నంబర్ మార్చేస్తారు.

గరుడ వార్త



## తొలి రోజు ప్రశాంతంగా ఇంటర్ పరీక్ష...

# ముగ్గురు విద్యార్థుల డిబార్

హైదరాబాద్ : ఇంటర్ వార్షిక పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. తొలి రోజు ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు(సెకండ్ లాంగ్వేజ్ పేపర్-1) ప్రశాంతంగా ముగిసినట్లు ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు వెల్లడించారు. బుధవారం జరిగిన పరీక్షకు 5,07,754 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా, 4,88,113 మంది హాజరయ్యారు. 19,641 మంది విద్యార్థులు హాజరు కాలేదు. కరీంనగర్, నిజామాబాద్, జనగామ జిల్లాల్లో మాల్ ప్రాక్టీస్ కేసులు ఒక్కొక్కటి చొప్పున నమోదు అయ్యాయి. ఇక ఇంటర్ బోర్డు నుంచి నల్లగొండ, మెదక్, జనగామ, నాగర్‌కర్నూల్, రంగారెడ్డి జిల్లాలకు అధికారులు వెళ్లి పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు.



**నిమిషం నిబంధనలో ఆగమాగం..**

విద్యార్థులు ఉదయం 8.45 గంటలకు సంబంధిత ఎగ్జామ్ సెంటర్‌లో ఉండాలి. ఉదయం 9 గంటల తర్వాత ఒక నిమిషం దాటినా ఎవరికి అనుమతి ఉండదు. ఇక ఈ ఏడాది 9,80,978 మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలకు హాజరుకానున్నారు. వీరిలో 4,78,718 మంది విద్యార్థులు మొదటి సంవత్సరం వారుండగా, 5,02,260 మంది విద్యార్థులు ఇంటర్ సెకండ్ ఇయర్ వాళ్లు ఉన్నారు. సెకండియర్ పరీక్షలకు హాజరయ్యే వారిలో 58,071 మంది ప్రైవేట్ విద్యార్థులున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్ పరీక్షల నిర్వహణకు 1,521 సెంటర్లను ఏర్పాటు చేశారు.

**ప్రత్యేక చర్యలు తీసుకున్న ఆర్టీసీ..**

విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకోవడానికి టీఎస్ ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. పరీక్ష కేంద్రాలలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఇక.. మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకుని రావొద్దని అధికారులు తెలిపారు. ఎగ్జామ్ సెంటర్ లలో నీటి, వైద్య సదుపాయం కల్పించారు.

**మొబైల్స్, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ నిరాకరణ..**

పరీక్ష ప్రారంభమయ్యే 9 గంటలకు ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించలేదు. చాలా ప్రాంతాల్లో విద్యార్థులు ఇబ్బందులకు గురయ్యారు. దీని కోసం గంట ముందే విద్యార్థులు పరీక్ష కేంద్రానికి చేరుకున్నారు.

**పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్...**

ప్రతీ పరీక్ష కేంద్రం పరిసరాల్లో 144వ సెక్షన్ అమలులో ఉంది. అంతేకాకుండా పరీక్ష కేంద్రాలకు సమీపంలోని జిరాక్స్ సెంటర్లను పోలీసు శాఖ మూసివేసింది. ప్రశ్నపత్రాలను సీసీ కెమెరాల పర్యవేక్షణలోనే ఓపెన్? చేశారు. పరీక్షలకు సంబంధించి ఏమైనా సందేహాలుంటే ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయం హెల్ప్ లైన్ కంట్రోల్ రూమ్ నెంబర్ 9603615652, 76710333232 సంప్రదించాలని తెలిపారు. ఇంటర్ పరీక్షల్లో ఒత్తిడిని ఎదుర్కోవడానికి టెలి మానస్ కార్యక్రమం లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫోన్ నెంబర్ 14416, 180091441655 కి కాల్ చేసి మానసిక నిపుణుల ద్వారా కౌన్సిలింగ్ పొందవచ్చని పేర్కొన్నారు.

## వేములవాడలో మహాశివరాత్రి

# - ఏర్పాట్లపై మంత్రి పొన్నం సమీక్ష

వేములవాడ : మహాశివరాత్రిని ఆధ్యాత్మిక శోభతో ఘనంగా నిర్వహించేందుకు కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సంబంధిత అధికారులను





ఆదేశించారు. రాష్ట్ర బీసీ%ు%రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్. వేములవాడ రాజ రాజేశ్వర స్వామి ఆలయం ఓపెన్ స్లాబ్ లో నిర్వహించిన మహాశివరాత్రి జాతర సమన్వయ సమావేశంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లతో కలిసి మంత్రి పాల్గొన్నారు. మార్చి 7 నుంచి మార్చి 9 వరకు 3 రోజుల పాటు మహా శివరాత్రి వేడుకలను అత్యంత వైభవోపేతంగా వేములవాడలో నిర్వహించేందుకు చేస్తున్న ఏర్పాట్లను మంత్రి శాఖల వారీగా రివ్యూ నిర్వహించారు, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా జాతర నిర్వహించాల్సి ఉంటుందని, నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి సన్నద్ధమయ్యే విధంగా వేగవంతంగా పూర్తి చేయాలని మంత్రి అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ క్షేత్రంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆధ్యాత్మికంగా, దైవికంగా నిబంధనలు పాటిస్తూ, ఎక్కడ ఎలాంటి లోపాలు జరగకుండా నిర్వహించాలని సూచించారు. పండుగ మూడు రోజులు వేములవాడకు ఎక్కువ బస్సు సర్వీసులు నడపాలని, మహాలక్ష్మి పథకం నేపథ్యంలో మహిళలకు ఉచిత ప్రయాణం ఉండందున అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉందని, భక్తుల రద్దీ ఆధారంగా డిపో మేనేజర్లు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ అవసరమైన రోడ్లలో అదనపు సర్వీసులు నడపాలని మంత్రి సూచించారు.

ఈ మూడు రోజులు గతంలో అందించే ప్రత్యేక పాసులను పూర్తిస్థాయిలో రద్దు చేస్తున్నామని, వాటి స్థానంలో ప్రత్యేక దర్శనానికి రూ.300 టికెట్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ మహాశివరాత్రి జాతరను కట్టుదిట్టంగా పని చేసే విజయవంతంగా నిర్వహించాలని, ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడే విధంగా వేములవాడ పట్టణాన్ని సన్నద్ధం చేయాలని అన్నారు.వేములవాడ ఆలయ అభివృద్ధి కోసం ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని, ఆలయ పరిసరాల్లో అపరిశుభ్రత దుర్వాసన ఉండకుండా చర్యలు తీసుకోవాలని, జాతర సమయంలో కట్టుదిట్టమైన భద్రత వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ మంత్రి , ప్రభుత్వ విప్ అందించిన సూచనలు పాటిస్తూ అధికారులు వివిధ శాఖల మధ్య ఉన్న చిన్న సమన్వయ లోపాలను పరిష్కరించుకొని పకడ్బందీగా జాతర నిర్వహించేందుకు కృషి చేయాలని ఆదేశించారు.

# అసెంబ్లీ సమావేశాలకు హాజరు కోసం హేమంత్ సొరెన్ పిటిషన్.. హైకోర్టు తిరస్కరణ

రాంచీ: జార్ఖండ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు హాజరయ్యేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ పిటిషన్ దాఖలు చేశారు. జార?ండ్ హైకోర్టు బుధవారం దీనిని తిరస్కరించింది. ఫిబ్రవరి 23న ప్రారంభమైన జార?ండ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు మార్చి 12న ముగియనున్నాయి. కాగా, మనీలాండరింగ్ కేసుపై దర్యాప్తు చేస్తున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) హేమంత్ సోరెన్‌ను ఫిబ్రవరిలో అరెస్ట్ చేసింది. 13 రోజుల ఈడీ కస్టడీ తర్వాత ఫిబ్రవరి 15 నుంచి బిర్సా ముండా సెంట్రల్ జైలులో ఆయన ఉన్నారు. అయితే ఈడీ అరెస్ట్‌కు ముందు హేమంత్ సోరెన్ సీఎం పదవికి రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో చంపై సోరెన్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు.



# మేడిగడ్డ బ్యారేజీనా...

## బొందలగడ్డనా మీరే తేల్చాలి:జగ్గారెడ్డి



హైదరాబాద్ : కాంగ్రెస్ నాయకులపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బిఆర్ఎస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలపై టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జగ్గారెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రేవంత్ రెడ్డి మాటలపై బిఆర్ఎస్ నాయకులు రాద్ధాంతం చేస్తున్నారని, మరి మేడిగడ్డనా బొందల గడ్డనా, మేడిగడ్డకు ఏం పీకనికి పోతున్నారని ముఖ్యమంత్రిగా పని చేసిన కెసిఆర్ అలాంటి మాటలు మాట్లాడటం సరైందా..? అని ఆయన ప్రశ్నించారు. మేడిగడ్డ బ్యారేజీనా..బొందల గడ్డనో కెసిఆర్ తేల్చాలని ఆయనన్నారు. మా వాళ్ళు మేడిగడ్డ లోని అవినీతిని పీకడానికి వెళ్లారని ఆయనన్నారు. మనం కూడా పద్దతిగా మాట్లాడాలి అని మీ మేనమామ కి చెప్పు హరీష్, మీరు ఒకటి అంటే మా వాళ్ళు వంద అంటారు అని జగ్గారెడ్డి హరీష్‌రావుకు సలహానిచ్చారు. మేడిగడ్డ పిల్లర్లు కుంగింది నిజమేనా కదా..? కెటిఆర్, హరీష్ రావు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. మీడియాలో వచ్చిన వార్తలు చూసి రాహుల్ గాంధీ మేడిగడ్డ పోయారని, ప్రజాధనం దుర్వినియోగం జరగొద్దని, బాద్యులపై చర్యలు ఉంటాయని రాహుల్ గాంధీ చెప్పారని ఆయనన్నారు. ప్రజల పన్నుల తో వచ్చిన డబ్బులతోనే ప్రాజెక్టు లు కడతారని, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సభలో మేడిగడ్డ లో ఏం జరిగిందో చూపించారన్నారు. ఆర్థికాంశాలు సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క ప్రజలకు వివరించారన్నారు. ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి, మంత్రులు మేడిగడ్డ వెళ్లి చూసి వచ్చారని తెలిపారు. రేవంత్ మాటలు గురించి మాట్లాడే వీళ్లు కెసిఆర్ మాటలు తప్పు అని ఎందుకు చెప్పరని ప్రశ్నించారు. మనం కూడా ఇలా మాట్లాడొద్దు అని మీ మేనమామా కు చెప్పు అని ఆయన హరీష్‌రావుకు సూచించారు. కెసిఆర్ ఒకటి అంటే మేము వంద అంటామని ధ్వజమెత్తారు. మేడిగడ్డకు మా సిఎం పిలిచినప్పుడు కెసిఆర్ ఎందుకు రాలేదని అడిగారు. దీనికి సమాధానం చెప్పాలని కోరారు. కెసిఆర్ అసెంబ్లీ లో చర్చకు ఎందుకు రాలేదని అడిగారు. కెసిఆర్ రాకుండా మేడిగడ్డ పోయినా వృధా అని కడియం శ్రీహరి మాటలకు విలువ లేదన్నారు. బాల్క సుమన్ పిల్లోడు..పిల్లాడిగా ఉండాలని హితువు పలికారు.

**బండి సంజయ్ క్షమాపణ చెప్పాలి**


బిజెపి నేత బండి సంజయ్ పొన్నం ప్రభాకర్‌కు క్షమాపణ చెప్పాలని జగ్గారెడ్డి డిమాండ్ చేశారు. మీ అమ్మని అంటే కోపం రాదా నీకు సంజయ్ అంటూ నిలదీశారు. శ్రీరాముడు దేవుణ్ణి మోడీ, సంజయ్, కిషన్ రెడ్డి లే మొక్కుతున్నట్టు, దునియాలో ఎవరు మొక్కడం లేదన్న బిల్డప్ ఇస్తున్నారని ధ్వజమెత్తారు. శ్రీరాముడు ఆదర్శ మూర్తి.. రానున్న తరాలకు ఆదర్శమని, ఆదర్శంగా బతకాలని చెప్పాడన్నారు. రాముడి పేరు మీద ఓట్లు అడిగి బిజెపి నేతలు బతుకుతున్నారని దుయ్యబట్టారు. శ్రీరాముడు తల్లి మాటలు విని అడవికి పోయాడు, రాముడు తల్లిని గౌరవించారు, మరి నువ్వు పొన్నం తల్లిని ఎందుకు గౌరవించలేదు సంజయ్ అంటూ నిలదీశారు. రాజకీయంగా పొన్నం, బండి ఎంత కొట్టుకున్న ఎవరు పట్టించుకోరని, కానీ అమ్మ గురించి మాట్లాడటం ఎందుకని అడిగారు. బండి సంజయ్ క్షమాపణ చెప్పే వరకు ఆందోళనలు కొనసాగుతాయని జగ్గారెడ్డి హెచ్చరించారు.

**మెదక్ నుండి పోటీకి ఆసక్తి లేదు**

మెదక్ ఎంపీగా పోటీ చేయాలని ఆసక్తి లేదని జగ్గారెడ్డి స్పష్టం చేశారు. పార్టీ ఎవరిని నిర్ణయిస్తే వాళ్లే అభ్యర్థి అని చెప్పారు. టైం బాగా లేక సంగారెడ్డిలో ఓడిపోయానని, . సంగారెడ్డిలో ఓడిపోయిన. మా ప్రజలు రెస్ట్ ఇచ్చారు. ఐదేళ్లు రెస్ట్ ఇచ్చారు. కృతజ్ఞతలు అని పేర్కొన్నారు. గెలిపిస్తే పని చేస్తా., ఓడకోడితే రెస్ట్ తీసుకుంటా అని చమత్కరించారు. గాంధీ భవన్ లో పార్టీ కోసం పని చేస్తున్నానన్నారు. కడియం శ్రీహరి గాలిపటం జీవితమని, ఎం అర్థం కాక మాట్లాడుతున్నాడని ధ్వజమెత్తారు. రాజకీయంగా ఆయనకు ఉన్న బాధ ఆయనకు ఉంటుందన్నారు. టిడిపి లో పని చేసినప్పుడు చంద్రబాబు మాటే కదా విన్నది, మా పార్టీ నాయకుడి మాట మేము వింటాం అన్నారు.

# కాంగ్రెస్‌కు అసోం నేత రానా గోస్వామి రాజీనామా

గువహతి : అసోం కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షులు రానా గోస్వామి పదవికి, పార్టీకి బుధవారం రాజీనామా చేశారు. ఆయన బిజెపిలో చేరనున్నారు. అక్కడ పార్టీ పెద్దలతో చర్చించి పార్టీలో చేరనున్నారని స్పష్టం అయింది. తాను ఆదివారమే రాజీనామా నిర్ణయం తీసుకున్నట్లు, ఇప్పుడు దీనిని అధికారికంగా ధృవీకరిస్తున్నట్లు రానా విలేకరులకు తెలిపారు. ఇందుకు పలు రాజకీయ కారణాలు ఉన్నాయని కూడా పేర్కొన్నారు. అసోం పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటిస్తున్నానని , కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలక సభ్యత్వాన్ని కూడా వదులుకుంటున్నానని గోస్వామి కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్‌కు రాసిన లేఖలో పేర్కొన్నారు. రాజీనామా తరువాత వెంటనే ఆయన ఢిల్లీకి చేరుకున్నారు. బిజెపి అధ్యక్షులు జెపి నడ్డాను కలిసి, అసోం సిఎం హిమంత బిస్వా సమక్షంలో బిజెపిలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. రాజీనామాకు ఆయన ఎటువంటి కారణాలు చూపలేదని అసోం కాంగ్రెస్ నేత దెబబ్రత సైకియా విలేకరులకు చెప్పారు. లోక్‌సభ ఎన్నికల దశలోగోస్వామి రాజీనామా ఈశాన్య కీలక రాష్ట్రం అసోంలో పార్టీ విజయావకాశాలపై ప్రభావం పడుతుంది. ఇక గోస్వామి బిజెపిలో చేరుతున్న విషయం తనకు తెలియదని సిఎం బిస్వా తెలిపారు. అయితే ఆయన పార్టీలోకి వస్తామంటే కాదనం, స్వాగతిస్తామని చెప్పారు.




# రాజా రెడ్డి, రాధా రెడ్డి దంపతులకు అకాడమీ రత్న

న్యూఢిల్లీ : సంగీత్ నాటక అకాడమీ బుధవారం ఆరుగురు అకాడమీ ఫెలో (రత్న)లు, 92 మంది కళాకారుల జాబితాను ప్రకటించింది. 2022, 2023 సంవత్సరాలకు గాను ప్రతిష్ఠాత్మక అవార్డులు అందుకునే కళాకారులలో గాయని బాంబే జయశ్రీ, నటులు అశోక్ సరాఫ్, రాజీవ్ వర్మ ఉన్నారు. జాతీయ సంగీత, నృత్య, నాటక అకాడమీ ప్రదర్శక కళల రంగంలో ప్రసిద్ధ వ్యక్తులను అకాడమీ ఫెలో (రత్న)లుగా ఎంపిక చేసింది. వారిలో కూచిపూడి నృత్య దంపతులు రాజా రెడ్డి, రాధా రెడ్డి, జానపద కళాకారుడు, రచయిత వినాయక్ ఖెడెకర్, వీణ విద్వాంసుడు ఆర్ విశ్వేశ్వరన్, కథక్ డ్యాన్సర్ సునయన హజారిలాల్, రంగస్థల దర్శకుడు దులాల్ రాయ్, నాటక రచయిత డిపి సిన్హా ఉన్నారు. 'సంగీత్ నాటక్ అకాడమీ, జాతీయ సంగీత, నృత్య, నాటక అకాడమీ జనరల్ కౌన్సిల్ ఈ నెల 21, 22 తేదీల్లో న్యూఢిల్లీలో నిర్వహించిన సమావేశంలో ప్రదర్శక కళల రంగంలో ఆరుగురు ప్రసిద్ధ వ్యక్తులను అకాడమీ ఫెలో (రత్న)లుగా ఏకగ్రీవంగా ఎంపిక చేసింది. అకాడమీ ఫెలోషిప్ అత్యంత ప్రతిష్ఠాత్మక, అరుదైన గౌరవం. ఇది ఏ సమయంలోనైనా 40మందికే పరిమితం' అని కౌన్సిల్ ఒక ప్రకటనలో తెలియజేసింది. అకాడమీ ఫెలో అవార్డు రూపంలో రూ. 3 లక్షల నగదు బహుమతి ఇస్తారు. అకాడమీ అవార్డుగా లక్ష రూపాయల నగదు బహుమతితో పాటు, తామ్రపత్రం, అంగవస్త్రం బహూకరిస్తారు.




సంగీత్ నాటక అకాడమీ ఫెలోషిప్‌లు, అవార్డులను తరువాత ప్రకటించే తేదీన ఒక ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బహూకరిస్తారు. 2022, 2023 సంవత్సరాలకు ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ యువ పురస్కార్‌ను 80 మంది యువ కళాకారులకు కూడా అకాడమీ ప్రకటించింది. ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ యువ పురస్కార్ రూపంలో రూ. 25 వేల నగదు బహుమతితో పాటు, ఒక తామ్రపత్రం, అంగవస్త్రం బహూకరిస్తారు.

# జార్ఖండ్‌లో రైలు ఢీకొని 12 మంది దుర్మరణం

రాంచి: జార్ఖండ్ ఘోర రైలు ప్రమాదం సంభవించింది. జార?ండ్‌లోని జాంతారా సమీపంలోని కాలాఝరియా స్టేషన్ వద్ద రైలు ఢీకొని 12 మంది ప్రాణాలు కోల్పోగా పలువురు గాయపడ్డారు. జాంతారా-కర్మతండ్ మార్గంలోని కల్ఝరియా సమీపంలో బుధవారం సాయంత్రం ఈ ఘోరం చోటుచేసుకున్నట్లు ప్రాథమిక సమాచారం. రైలులో మంటలు చెలరేగినట్లు సమాచారం అందుకున్న భగల్‌పూర్ వెళ్లే అంగ ఎక్స్‌ప్రెస్‌లోని ప్రయాణికులు పక్కనున్న రైలు పట్టాలపైకి దూకారు. అయితే అదే సమయంలో ఝుంఝూ-అసన్‌సోల్ ఎక్స్‌ప్రెస్ అదే మార్గంలో రావడంతో రైలు కింద పడి తునాతునకలయ్యారు.



Printed, Published and owned by **VISHWANATH V**, Printed at S A Printers D No 3 92 Shed No 2, Sy No 45 and 49, Sadashiv Nagar Narapally Village, Ghatkesar Mandal, Medchal - Malkajgiri District, Telangana - 501301.
and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State.
Editor : **VISHWANATH V**, **RNI Regd. No. TELTEL/2023/86207**, Phone No. 8977598262, Email Id : reportervishwanath@gmail.com